ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
బుధవారం 31 జనవరి 2024



అమర్‌నాథ్ కుటుంబానికి ఆర్థిక సాయం

గతేడాది వైసీపీ కార్యకర్త చేతిలో సజీవ దహనమైన చెరుకుపల్లికి చెందిన బాలుడు అమర్నాథ్‌గౌడ్ కుటుంబసభ్యులను భువనేశ్వరి నిజం గెలవాలి యాత్రలో భాగంగా మంగళవారం పరామర్శించారు. బాలుడి సోదరి హేమశ్రీకి ఎన్నారై స్వచ్ఛంద సంస్థ జొన్నలగడ్డ వీరయ్యచౌదరి, జొన్నలగడ్డ వేణు, దివ్య మద్దునూరి మిత్రబృందం సమకూర్చిన రూ.4 లక్షల 50 వేల చెక్కును, యూఎస్ఏకు చెందిన స్ఫూర్తి ఫౌండేషన్ సేకరించిన రూ.3 లక్షల 58 వేల చెక్కును అందజేశారు. కళాశాలలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా చదువుకుంటున్న హేమశ్రీని అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో హేమశ్రీ కన్నీటి పర్యంతమవగా దగ్గరకు తీసుకుని కలత చెందాల్సిన అవసరం లేదని, ఉన్నతస్థాయి ఉద్యోగం వచ్చే వరకు కుటుంబానికి అండగా ఉంటామని భువనేశ్వరి భరోసా ఇచ్చారు.

చదువుకు అండగా..

గతేడాది సెప్టెంబరు 10న చంద్రబాబు అరెస్టు వార్తలను టీవీలో చూస్తూ గుండెపోటుతో యద్దనపూడి గ్రామానికి చెందిన టెక్కెం నాగేశ్వరరావు మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉండగా పెద్ద కుమార్తె వివాహం అవ్వగా, చిన్న కుమార్తె డిగ్రీ పూర్తి చేశారు. సివిల్స్‌కు వెళ్లాలన్న తన కోరికను తండ్రి మరణించడంతో విరమించుకోగా, ప్రస్తుతం భువనేశ్వరి ఆమె చదువుకు భరోసా ఇచ్చారు. అనంతరం ఆ కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థికసాయం అంద జేశారు.


యద్దనపూడిలో టెక్కం నాగేశ్వరరావు కుటుంబానికి ఆర్థికసాయం చెక్కు అందిస్తున్న భువనేశ్వరి

మొవ్వ సింగారావు కుటుంబానికి..

చంద్రబాబు అరెస్టుతో మనస్తాపానికి గురై పర్చూరు మండలం చిననందిపాడు గ్రామానికి చెందిన మొవ్వ సింగారావు గతేడాది అక్టోబరు 12న మరణించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన సంపాదన మీదే ఆధారపడి ఆ కుటుంబం బతుకుతోంది. ఈ క్రమంలో భువనేశ్వరి ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి రూ.3 లక్షలు అందజేశారు.

కష్టాలు వింటూ.. కన్నీళ్లు తుడుస్తూ..


చెరుకుపల్లిలో తోట వెంకటేశ్వరరావు భార్య విజయలక్ష్మీకి చెక్కును అందిస్తున్న భువనేశ్వరి, ప్రక్కన ఎమ్మెల్యే అనగాని

కుటుంబ సభ్యుడ్ని కోల్పోయిన మీరు ఎంత బాధలో ఉన్నారో తెలుసు. అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం.. టీడీపీ కార్యకర్తలంతా మా కుటుంబ సభ్యులే.. ఏ కష్ట మొచ్చిన పార్టీ అండగా ఉంటుంది.. ఏ సమయంలో అయినా మా దగ్గరికి రావచ్చు.. అంటూ చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ధైర్యం చెప్పారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో గతంలో మృతి చెందిన బాధిత కుటుంబాల కష్టాలు వింటూ.. వారి కన్నీళ్లు తుడిచారు. కుటుంబసభ్యుడ్ని కోల్పోయి నీరింకిన కళ్లతో ఉన్న బాధిత కుటుం బాలకు నిజం గెలవాలి యాత్ర ద్వారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. రేపల్లె, పర్చూరు నియోజకవర్గాల పరిధిలో భువనేశ్వరి పర్యటన మంగళవారం జరిగింది. బాధిత కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబాలకు భువనేశ్వరి ఆర్థిక సాయం అందజేశారు. చంద్రబాబు అరెస్టుతో జిల్లాలో చనిపోయిన ముగ్గురూ నిరుపేదలే కావడం, కుటుంబ భారం మోసే వారే తనువుచాలించడంపై ఆమె చలించిపోయారు.

- అధైర్యపడొద్దు అండగా ఉంటామని భరోసా
- నిజం గెలవాలి యాత్రలో భువనేశ్వరి పరామర్శ
- రేపల్లె, పర్చూరు నియోజకవర్గాల పరిధిలో పర్యటన

రేపల్లె, చెరుకుపల్లి / బాపట్ల, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక ప్రాణాలొదిలిన మూడు కుటుంబాలను మంగళవారం భువనేశ్వరి పరామర్శించారు. వారికి ధైర్యాన్ని నింపడంతో పాటు ఆర్థికంగా సాయం అందించడానికి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి జిల్లాలో పర్యటించారు. చెరుకుపల్లిలో ఒకరు, పర్చూరు నియోజకవర్గం చిననందిపాడు, యద్దనపూడి గ్రామాల్లో ఒక్కొక్కరు గుండెపోటుతో గతేడాది మృతి చెందగా వారి కుటుంబాలకు భువనేశ్వరి ఆత్మీయ పరామర్శ మనోధైర్యాన్ని ఇచ్చింది. ఆయా గ్రామాల్లో పర్యటించిన ఆమె బాధిత కుటుంబాలను పరామర్శించి మృతుల చిత్రపటాల వద్ద నివాళులు అర్పించి, వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. చంద్రబాబుపై ఉన్న అభిమానంతో ఆయన అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటు వచ్చి మరణించారని వారి కుటుంబసభ్యులు భువనేశ్వరి ఎదుట కన్నీటి పర్యంతమవగా అండగా ఉంటానని వారి భుజం తట్టి ధైర్యం చెప్పారు. నిజం గెలవాలి యాత్రలో భాగంగా చెరుకుపల్లిలో తోట వెంకటేశ్వరరావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. అనంతరం రూ.3 లక్షల చెక్కును వెంకటేశ్వరరావు భార్య విజయలక్ష్మికి అం దజేశారు. భావోద్వేగానికి గురై కన్నీరు పెట్టుకున్న వెంకటేశ్వరరావు కుమారులు సురేష్, రాజేష్ ఎలాంటి ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదని అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

నిజం గెలవాలి యాత్ర సాగిందిలా..

గన్నవరం విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో నిజం గెలవాలి యాత్ర సాగింది. భువనేశ్వరికి జిల్లా ప్రారంభంలో కార్యకర్తలు ఆహ్వానం పలికారు. చిలుమూరు కరకట్టపై ఉన్న ఆంజనేయస్వామికి భువనేశ్వరి ప్రత్యేక పూజలు చేశారు. కొల్లిపర మండలం పిడపర్తిపాలెం మహిళలు భువనేశ్వరి వాహన శ్రేణికి ఘనంగా స్వాగతం పలికారు. భువనేశ్వరికి హారతులు ఇచ్చి శాలువాతో సన్మానించారు. అనంతరం


కొల్లూరులో భువనేశ్వరికి స్వాగతం పలుకుతున్న మాజీ మంత్రి ఆనందబాబు

చెరుకుపల్లిలోని బాధిత కుటుంబం ఇంటి వద్దకు చేరుకుని వారిని పరామర్శించారు. వెల్లటూరులో మహిళలు అభ్యర్థన మేరకు వాహనం నుంచి బయటకు వచ్చి భువనేశ్వరి అభివాదం చేశారు. దారి పొడవునా మహిళలు ఆమెను చూసేందుకు బారులు తీరారు. చెరుకుపల్లిలో అయితే అపూర్వ స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో భువనేశ్వరి వెంట మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ బాపట్ల, చీరాల ఇన్‌చార్జులు వేగేశన నరేంద్రవర్మ, ఎంఎం కొండయ్య, టీడీపీ చెరుకుపల్లి మండల అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పంతాని మురళీధరరావు, రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఉప్పాల సాంబశివరావు, పూషడపు కుమారస్వామి, తాతా ఏడు కొండలు, రామకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


చెరుకుపల్లిలో ప్రజలకు అభివాదం చేస్తున్న భువనేశ్వరి, ఎమ్మెల్యే అనగాని

చేయూత ఏరివేత



- లబ్ధిదారుల తగ్గింపునకు అడ్డదారులు
- కరెంటు బిల్లుల పేరుతో అడ్డగోలుగా కోతలు
- 300 యూనిట్లు దాటించేందుకు పిల్లిమొగ్గలు
- సెప్టెంబరు నుంచి ఇదిగో.. అదిగో అంటున్న ప్రభుత్వం

మంగళగిరికి చెందిన ఓ మహిళకు వలంటీర్ ఫోన్ చేసి మీకు చేయూత ఆగిపోయిందండీ అని చెప్పిం ది. విద్యుత్ బిల్లు 300 యూనిట్లు దాటడమే కారణ మని చెప్పింది. ఏమిటా అని సచివాలయంలో అడిగితే ఆమె హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో రెండు మీటర్లు చూపిస్తున్నాయని చెప్పారు. ఆ రెండు మీటర్లు కలుపుకున్నా ఆమె కరెంటు బిల్లు 290 యూనిట్లు దాటలేదు. కానీ ప్రభుత్వం మాత్రం 310 యూనిట్లు వచ్చిందని చెప్పి ఆమెకు చేయూత ఆపేశారు. ఏమిటా అని లోతుగా పరిశీలిస్తే ఒక ఏడాదిలో 300 యూనిట్లు దాటిని నెలల సగటు తీసుకుని ఆమె చేయూత ఆపేశారని తేలింది.

గుంటూరు, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాలను అంతకంతకూ నీరుగార్చడం ధ్యేయంగా ప్రభుత్వం ఏటికేడు మార్పులు, నిబంధనలను కఠినతరం చేస్తోంది. ముందు ఏదో ఒక సాకుతో లబ్ధిదారులను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇదేదో ఒక పథకానికి పరిమితా అంటే కాదు. అన్ని పథకాల పరిస్థితి ఇలానే ఉంది. ఈ కోవలోకి చేయూత చేరింది. ఏదో ఒకలా లబ్ధిదారులను తొలగిస్తే ఆ తర్వాత వారి ఖర్మం అన్నట్లుగా ప్రభుత్వ తీరు ఉందన్న విమర్శలున్నా పాలకులు లెక్క చేయడంలేదు. ఇప్పటికే సంక్షేమ పథకాలకు సవాలక్ష నిబంధనలు పెట్టి లబ్ధిదారులను ఎక్కడికక్కడ దిగ్గోసినా ప్రభుత్వానికి తృప్తి కలిగినట్లుగా లేదు. తప్పుడు పద్ధతుల్లో ఆ నిబంధనలను అన్వయించి లబ్ధిదారులను భారీగా తగ్గించేపనిలో తలమునకలై ఉంది.

నిబంధనలు ఇలా.. అమలు ఇలా..

చేయూత అమలుకు ప్రభుత్వం అనేక నిబంధనలు పెట్టింది. విద్యుత్ వినియోగం 300 యూనిట్లు దాటరాదు. నాలుగు చక్రాల వాహనం ఉండరాదు. ఐటీ చెల్లింపులు చేసి ఉండకూడదు. ఇంట్లో ప్రభుత్వ పింఛను తీసుకునేవారు ఉండకూడదు. ఇంటి స్థలం, పొలం నిర్ణీత విస్తీర్ణాన్ని మించి ఉండకూడదు అంటూ ప్రభుత్వం అనేక నిబంధనలు పెట్టింది. వాటిని అమలు చేసిన కారణంగా గత మూడు దఫాల్లోనే చాలామంది చేయూత పథకానికి అనర్హులుగా మారిపోయారు. ఈసారి లబ్ధిదారులను ఏరివేసేందుకు అవకాశం దొరకలేదు. దీంతో అడ్డదారుల్లో నిబంధనలను అన్వయించి లబ్ధిదారులను మోసం చేస్తోంది. ఆరునెలల విద్యుత్ వినియోగ సగటు 300 యూనిట్లు దాటరాదన్న నిబంధనను తప్పుడు దారిలో అన్వయిస్తోంది. ప్రస్తుతం ఉన్న ఆరు నెలల సగటు కాకుండా, మొత్తం విద్యుత్ వినియోగంలో అత్యధికంగా విద్యుత్ వినియోగించిన నెలలు ఎంచుకుని ఆ సగటును చూపించి లబ్ధిదారులను తొలగిస్తోంది. గతంలో ఏనాడో కారు కొని ఉండి అది ఇప్పుడు అమ్ముకుని ఉన్నా, కారు లేదన్న విషయాన్ని పక్కకు పెట్టి లబ్ధిదారులను తొలగిస్తున్నారు. ఐటీ విషయంలో కూడా ఇదే జరుగుతోంది. గృహరుణం కోసం గతంలో ఏనాడో చెల్లించిన ఐటీ చెల్లింపులు, ఐటీ కట్టినవారు రేషన్ కార్డులో ఉన్నారనే కారణంతో చాలా మందికి చేయూత ఆపేశారు. చేయూత లబ్ధి పొందే మహిళ సోదరుడు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాడనో, తండ్రి విశ్రాంత ఉద్యోగ పింఛను తీసుకుంటున్నాడనో, ఐటీ చెల్లించాడనో పెళ్లై వేరే కుటుంబంలోకి వెళ్లిపోయిన మహిళలకు కూడా పింఛను తొలగిస్తున్న ఘటనలు అనేకం ఉన్నాయి.

ఫిబ్రవరి వచ్చినా ఊసేలేని పథకం

ఆది నుంచి చేయూత పథకాన్ని ప్రభుత్వం జాప్యం చేస్తూనే వస్తోంది. 2019 జూన్‌లో అధికారంలోకి వచ్చిన వెంటనే చేయూత పేరుతో హడావుడి చేసింది. అయితే 2020 ఆగస్టు 12 వరకూ ఆ పథకం ఊసే ఎత్తలేదు. అధికారం చేపట్టిన 14 నెలల వరకూ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించలేదు. 2021 జూన్‌లో రెండో దఫా చేయూత నగదు అందించిన ప్రభుత్వం 2022 సెప్టెంబరు 23 వరకూ మూడో దఫా చేయూత అందించలేదు. అంటే 2021 తర్వాత మరో 16 నెలలకుగానీ లబ్ధిదారులకు చేయూత దక్కలేదు. కాగా కిందటేడాది సెప్టెంబరు నుంచి చేయూత ఇదిగో.. అదిగో అంటున్న ప్రభుత్వం ఇప్పటి వరకూ ఆ ఊసే ఎత్తలేదు. అక్టోబరులో ఇస్తారన్న చేయూత, జనవరిలో కూడా ఇవ్వలేదు. తాజాగా ఫిబ్రవరి అంటున్నారు. అదైనా అమలవుతుందో లేదో తెలియని పరిస్థితి. ఎన్నికల కోడ్ సమీపిస్తోన్న నేపథ్యంలో ప్రభుత్వమే కావాలని జాప్యం చేస్తోందా అన్న అనుమానాలు లబ్ధిదారులు వ్యక్తం చేస్తున్నారు.

ఒక సారి ఆగిపోతే ఇక అంతే..

ప్రభుత్వం ఏదో ఒక మెలిక పెట్టి ఒకసారి పథకానికి అనర్హులుగా చేస్తే ఇక వారికి పథకం అందడం దాదాపు అసాధ్యమే! తమ వద్ద ఆధారాలు ఉన్నా, ఎంపిక విధానంలో లోపమున్నా లబ్ధిదారులు చేయగలిగిందేమీ లేదు. కావాలంటే సచివాలయానికి వెళ్లి ఆధారాలతో ఒక అభ్యర్థన పెట్టుకోవచ్చు. కానీ దాన్ని పరిశీలించి పరిష్కరించే అధికారం, అవకాశం ఏ ఒక్కరికీ లేదు. క్షేత్రస్థాయిలో ఉండే గ్రామ, వార్డు సంక్షేమ అధికారి మొదలు, ఎంపీడీవో, డీఆర్‌డీఏ పీడీ వరకూ ఎవరూ ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో అనర్హత బారిన పడిన లబ్ధిదారుల గోడు వినేవారే లేకుండా పోయారు.

ఎనిమిదో రోజుకు.. సెర్ప్ సమ్మె

- కొనసాగుతున్న ఉద్యోగుల ఆందోళన

నరసరావుపేట, జనవరి 30: డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె మంగళవారానికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా సెర్ప్ ఉద్యోగులు నరసరావుపేట స్టేషన్ రోడ్డులోని గాంధీ పార్కు వద్ద ధర్నా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మంత్రుల సబ్ కమిటీ ద్వారా సెర్ప్ సంస్థను ప్రభుత్వ సంస్థగా గుర్తించి కేడర్ ఫిక్స్ చేస్తూ, పే స్కేలు అమలు చేయాలన్నారు. పంచాయతీరాజ్ డెవలప్‌మెంట్ పరిధిలో శాంక్షన్ పోస్టులుగా గుర్తిస్తూ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలన్నారు. నూరు శాతం ఈపీఎఫ్ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న గ్రాట్యూటీ రూ.16 లక్షలు, హెచ్‌ఆర్‌ఏ జీవోను తమకు కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జేఏసీ నేతలు ఏ జగ్జీవన్‌రావు, షేక్ సలీమ్, సుజాత, హనుమనాయక్, ఎం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.


నరసరావుపేటలో ఉద్యోగుల నిరవధిక సమ్మె శిబిరం

స్మార్ట్ టౌన్‌షిప్‌లు కలేనా?

- భూసేకరణకు నిధులు ఇవ్వని ప్రభుత్వం
- లేఅవుట్‌లు ఏర్పాటు ప్రతిపాదనలకే పరిమితం
- నవులూరు మినహా పట్టణాల్లో గజం కూడా సేకరించింది లేదు
- మిధ్యగానే మధ్యతరగతికి స్థలాలు

నవులూరు వద్ద స్మార్ట్ సిటీ నమూనా చిత్రం



పట్టణాలు, శివారు ప్రాంతాల్లో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అల్పాదాయ వర్గాల వారు స్థలాలు కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకోవడం కలగానే మిగులుతోంది. ఈ నేపథ్యంలో మిడిల్ ఇన్‌కం గ్రూప్(ఎంఐజీ) జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ పథకాన్ని ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశ పెట్టింది. ఇందులో ప్రభుత్వమే భూమి కొనుగోలు చేస్తుంది. అసైన్డ్ భూమి ఉంటే సేకరిస్తుంది. లేఅవుట్ రూపొందిస్తుంది. ఇరవై ఏళ్ల క్రితం ఐడీఎస్ఎంటీ పేరుతో ఇలాంటిది అమలైంది. పాత పథకాన్నే తిరిగి ప్రభుత్వం ప్రవేశ పెట్టినప్పటికి నేటివరకు పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అమలు చేయడాన్ని విస్మరించింది. మధ్యతరగతికి స్థలాలు మిధ్యగానే మిగిలిపోయాయి.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

మధ్యతరగతికి స్థలాల పంపిణీ ముందడుగు పడటంలేదు. పట్టణాల వారీగా అధికారులు ప్రభుత్వానికి భూమిని సేకరించడానికి ప్రతిపాదనలు పంపారు. ఇంతవరకు కొన్ని పట్టణాల్లో గజం స్థలం కూడా సేకరించలేదు. రాజధాని ప్రాంతంలో మినహా మరెక్కడా స్థలాలు లేవు. భూమిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. ఈ లేఅవుట్లు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల ద్వారా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అథారిటీల వారీగా స్థలాలను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా నేటివరకు నిధుల విడుదలకు అతీగతి లేదు. దీంతో భూసేకరణ నిలిచిపోయింది.

మూడేళ్ల కిందటే ఆదేశాలు..

ప్రభుత్వం ఎంఐజీ వారికి స్థలాలివ్వాలని 2020 సంవత్సరంలో అధికారులకు ఆదేశాలిచ్చింది. అన్ని నియోజకవర్గ కేంద్రాలు, మునిసిపాల్టీల పరిధి లో స్థలసేకరణ చేపట్టాల్సి ఉండగా ఇంతవరకు ఒక్కచోట కూడా కొలిక్కిరాలేదు. రెవెన్యూ సహకారం తో స్థలాలను సేకరించి లేఅవుట్‌లు ఆమోదం తీసుకొనే బాధ్యతలను అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు అప్పగించింది. సంబంధిత అధికారులు స్థలసేకరణ అంశాన్ని రెవెన్యూ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందనలేదు. నిబంధనల ప్రకారం పట్టణానికి అయిదు కిలోమీటర్ల లోపునే భూమిని సేకరించాల్సి ఉంది. అదీ కూడా ఎకరం రూ.కోటిన్నర లోపు ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ విధంగా పట్టణాలకు చుట్టుపక్కల భూమి లభ్యం కావడంలేదు. అత్యధిక ధరతో కొనుగోలు చేస్తే ఆ భారం లబ్ధిదారులపై పడుతోంది.

మునిసిపాలిటీల వారీగా డిమాండ్...

అన్ని పట్టణాల పరిధిలో పది ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం సేకరించాల్సి ఉంది. 150, 200, 240 గజాలుగా ప్లాట్లను విభజిస్తారు. లేఅవుట్‌లో రహదారులు, కాలువలు, విద్యుత్తు సౌకర్యం కల్పిస్తుంది. రిజర్వ్ స్థలంలో ప్రజావసరాల కోసం బడి, గుడి వంటివి నిర్మిస్తుంది. అనంతరం దరఖాస్తులు స్వీకరిస్తుంది. తక్కువ వేతనంతో పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, చిరు వ్యాపారులు ఎవరైనా ఇందుకు అర్హులే. లేఅవుట్ ఆమోదం అనంతరం దరఖాస్తుదారులను ఎంపిక చేయాల్సి ఉంది. మూడు జిల్లాల పరిధిలో స్థలాల డిమాండ్‌ను సంబంధిత అధికారులు గుర్తించారు. ఈ మేరకు మునిసిపాల్టీల వారీగా ప్లాట్ల డిమాండ్‌ను నిర్ధారించారు. దాదాపు 28,416 ప్లాట్లు అవసరం ఉందని గుర్తించారు. నరసరావుపేట మునిసిపాల్టీలో 1864 ప్లాట్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సదరు అధికారులు సిద్ధం చేశారు. అలాగే చిలకలూరిపేట 651 ప్లాట్లు, మాచర్ల 108, సత్తెనపల్లి 346, వినుకొండ 608, పిడుగురాళ్ల 482, దాచేపల్లి 56, గురజాల 21, బాపట్ల 3171, గుంటూరు 9614, మంగళగిరి 1344, పొన్నూరు 531, రెపల్లే 1066, తాడేపల్లి 2065, తెనాలి 2962, అద్దంకి 1104, చీరాల 2095 ప్లాట్లు అవసరం ఉందని నిర్ధారించారు. ఈ మేరకు అర్బన్ అథారిటీలు భూమి సేకరణకు ప్రతిపాదనలు రూపొందించాయి. రాజధాని పరిధిలో మంగళగిరి నియోజకవర్గం నవులూరులో గజంరూ.17,499గా నిర్ణయించి దరఖాస్తులను స్వీకరించారు. ఇక్కడ మినహా మరెక్కడా అమలు జరగలేదు. ఈ ప్రక్రియ దాదాపు అటకెక్కినట్లే. పథకం అమలు లక్ష్యం ఘనంగా ఉన్నా ఆచరణ మాత్రం శూన్యమని చెప్పవచ్చు.

సచివాలయమా.. వైసీపీ కార్యాలయమా..

అర్థంకాక తలలు పట్టుకుంటున్న ప్రజలు

గురజాలటౌన్, జనవరి 30: అవి సచివాలయాలా లేదంటే వైసీపీ కార్యాలయాలా అర్థం కాక ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. సచివాలయాలను ఏర్పాటు చేసి పాలనను ప్రజల వద్దకు తీసుకువచ్చామని ప్రభుత్వం చెప్తోంది. అయితే ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సచివాలయాలకు వైసీపీ బోర్డులు ఏర్పాటు చేశారు. దీంతో అవి ప్రభుత్వ కార్యాలయాలా లేక పార్టీ కార్యాలయాలా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గురజాల పట్టణ, మండల పరిధిలోని చాలా సచివాలయాలకు వైసీపీ బోర్డులు తగిలించి ఉన్నాయి. ప్రజలకు నిత్యం సేవలందించాల్సిన సచివాలయాలు వైసీపీ ప్రచార కార్యాలయాలుగా మారాయని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలను అధి కార పార్టీ నేతలు సచివాలయా ల్లో జరుపుతుండడంపై ప్రజలు మండి పడుతున్నారు.


గురజాలలో సచివాలయానికి ఉన్న వైసీపీ బోర్డు

ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో పీజీ డిప్లొమాలు



హైదరాబాద్-రాజేంద్రనగర్‌లో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్(ఎన్ఐఆర్‌డీపీఆర్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. 'రూరల్ డెవలప్‌మెంట్(గ్రామీణాభివృద్ధి)' ప్రధానాంశంగా వీటిని రూపొందించారు. ఇవి పూర్తిగా రెసిడెన్షియల్ ప్రోగ్రామ్‌లు. వీటికి ఏఐసీటీఈ గుర్తింపు ఉంది. ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. పర్సనల్ ఈ-మెయిల్ ఐడీ, మొబైల్ నెంబర్‌లను తప్పనిసరిగా తెలపాలి. ప్రోగ్రామ్ మొదటి ట్రైమెస్టర్‌లో ప్రతిభ కనబరచిన అభ్యర్థులకు సంస్థ స్కాలర్‌షిప్‌లు అందిస్తుంది.

పీజీ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్-రూరల్ మేనేజ్‌మెంట్ (పీజీడీఎం-ఆర్ఎం): ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ద్వితీయ శ్రేణి మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి సంవత్సర పరీక్షలు రాసేవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 45 శాతం మార్కులు చాలు. క్యాట్/ ఎక్స్‌ఏటీ/మ్యాట్/ సీమ్యాట్/ఏటీఎంఏ/జీమ్యాట్ వ్యాలిడ్ స్కోర్ తప్పనిసరి. ఈ స్కోర్ ఆధారంగానే అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేసి గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూలకు పిలుస్తారు. వీటిలో చూపిన మెరిట్ ఆధారంగా అడ్మిషన్ ఇస్తారు.

పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ రూరల్ డెవలప్‌మెంట్ మేనేజ్‌మెంట్ (పీజీడీఆర్‌డీఎం): ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు అప్లయ్ చేసుకోవచ్చు. చివరి సంవత్సర పరీక్షలు రాసేవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. డిగ్రీలో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూలకు పిలుస్తారు. వీటిలో సాధించిన మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు.

ముఖ్య సమాచారం

- **ప్రోగ్రామ్ ఫీజు:** ఏడాదికి రూ.2,20,500
- **భోజన, వసతి ఖర్చులు:** ఏడాదికి రూ.1,11,000
- **కాషన్ డిపాజిట్:** రూ.10,000
- **సీట్ రిజిస్ట్రేషన్ ఫీజు:** రూ.20,000
- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.400; దివ్యాంగులు, ఈడబ్ల్యూఎస్, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.200
- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 21
- **వెబ్‌సైట్:** www.nirdpr.org.in

కొమెడ్‌కె యూజీఈటీ నోటిఫికేషన్

కన్సార్షియం ఆఫ్ మెడికల్, ఇంజనీరింగ్ అండ్ డెంటల్ కాలేజెస్ ఆఫ్ కర్ణాటక(కొమెడ్‌కె)- ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి ఉద్దేశించిన అండర్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్(యూజీఈటీ) 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దేశవ్యాప్తంగా 400 సెంటర్లలో ఈ ఎగ్జామ్‌ని నిర్వహిస్తారు. ఇందులో సాధించిన మెరిట్, కౌన్సెలింగ్‌ల ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. సింగిల్ విండో సిస్టమ్‌ను అనుసరిస్తారు. కొమెడ్‌కెలో సభ్యత్వమున్న 190 ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూషన్‌లలో అడ్మిషన్స్ ఇస్తారు. బీఈ/బీటెక్ ప్రోగ్రామ్‌లలో మొత్తం 20,000 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇంజనీరింగ్ విభాగాలు, పార్టిసిపేటింగ్ కళాశాలల వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

అర్హత: గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథమెటిక్స్, ఇంగ్లీష్ ప్రధాన సబ్జెక్టులుగా ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. గ్రూప్ సబ్జెక్టులలో కనీసం 45 శాతం మార్కులు ఉండాలి. కెమిస్ట్రీకి బదులుగా బయోటెక్నాలజీ/బయాలజీ/కంప్యూటర్ సైన్స్/ఎలక్ట్రానిక్స్ చదివినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. డిప్లొమా అభ్యర్థులు దరఖాస్తుకు అనర్హులు. లేటరల్ ఎంట్రీ అడ్మిషన్స్ ఉండవు.

కొమెడ్‌కె యూజీఈటీ వివరాలు: ఇది కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ). ఇందులో మొత్తం 180 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథమెటిక్స్ సబ్జెక్టుల నుంచి ఒక్కోదానిలో 60 ప్రశ్నలు అడుగుతారు. పదకొండు, పన్నెండు తరగతులకు నిర్దేశించిన సీబీఎస్ఈ సిలబస్ నుంచి ప్రశ్నలు ఇస్తారు. ప్రశ్నకు ఒక మార్కు చొప్పున మొత్తం మార్కులు 180. నెగెటివ్ మార్కులు లేవు. ప్రశ్నపత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది. పరీక్ష సమయం మూడు గంటలు. విద్యార్థుల సౌలభ్యం కోసం సంస్థ 11 విభిన్న మాక్ టెస్ట్‌లను నిర్వహిస్తోంది. వీటి కోసం విడిగా రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 15 నుంచి ఈ టెస్ట్‌లు అందుబాటులో ఉంటాయి.

- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** ఫిబ్రవరి 1 నుంచి
- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 5
- **వెబ్‌సైట్:** www. comedk.org

ఏఐఐఏలో పంచకర్మ టెక్నీషియన్ కోర్సు

న్యూఢిల్లీలోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఏఐఐఏ)- పంచకర్మ టెక్నీషియన్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. దీనికి నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్(ఎన్‌సీవీఈటీ) గుర్తింపు ఉంది. కోర్సు వ్యవధి ఏడాది. ఇందులో 30 సీట్లు ఉన్నాయి. అకడమిక్ మెరిట్, ఎంట్రెన్స్ ఎగ్జామ్/కౌన్సెలింగ్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసి అడ్మిషన్స్ ఇస్తారు. కోర్సును ఇంగ్లీష్, హిందీ మాధ్యమాల్లో బోధిస్తారు. కోర్సులో భాగంగా థియరీ, ప్రాక్టికల్ తరగతులు ఉంటాయి. కోర్సు చివరలో థియరీ అండ్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ ఉంటుంది. దీనిని హెల్త్‌కేర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్(హెచ్ఎస్ఎస్‌సీ) నిర్వహిస్తుంది. ఈ పరీక్షలో అర్హత పొందినవారికి హెచ్ఎస్ఎస్‌సీ సర్టిఫికెట్లు ప్రదానం చేస్తుంది. ఈ కోర్సు పూర్తిచేసిన వారికి కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన సంస్థలు, ఆయుర్వేదిక్ హాస్పిటల్స్, పంచకర్మ సెంటర్స్, హెల్త్ రిసార్ట్స్, వెల్‌నెస్ సెంటర్లలో ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

అర్హత: గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులు/ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలకు సన్నద్ధమౌతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థుల వయసు 16 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి. మానసిక, శారీరక దృఢత్వం తప్పనిసరి.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.350; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.150
- **కాషన్ డిపాజిట్:** రూ.5000
- **స్పీడ్ పోస్ట్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 10
- **వెబ్‌సైట్:** https://aiia.gov.in

దిక్సూచి DIKSUCHI

ఎన్‌డీఏలో గ్రూప్ 'సి' పోస్టులు

జాబ్ కార్నర్

పుణె ఖడక్‌వాస్లాలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ... డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా కింద పేర్కొన్న గ్రూప్ 'సి'(బ్యాక్‌లాగ్ సహా) ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.



1. లోయర్ డివిజన్ క్లర్క్: 16 పోస్టులు
2. స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 2: 1
3. డ్రాఫ్ట్స్‌మన్: 2
4. సినిమా ప్రొజెక్షనిస్ట్-2: 1
5. కుక్: 14
6. కంపోజిటర్-కమ్ ప్రింటర్: 1
7. సివిలియన్ మోటార్ డ్రైవర్ (ఓజీ): 3
8. కార్పెంటర్: 2
9. ఫైర్‌మన్: 2
10. టీఏ - బేకర్ అండ్ కాన్ఫెక్షనర్: 1
11. టీఏ - సైకిల్ రిపేరర్: 2
12. టీఏ - ప్రింటింగ్ మెషిన్ ఆపరేటర్: 1
13. టీఏ - బూట్ రిపేరర్: 1
14. మల్టీ టాస్కింగ్ స్టాఫ్ ఆఫీస్ అండ్ ట్రెయినింగ్: 151

మొత్తం ఖాళీలు: 198

అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్, 12వ తరగతి, ఐటీఐ, సంబంధిత విభాగంలో డిప్లొమా ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ఉద్యోగ ప్రకటన ప్రచురితమైన తేదీ నుంచి 21 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలి.

వెబ్‌సైట్: https://ndacivrect.gov.in/

నాల్కోలో జూనియర్ ఫోర్‌మెన్

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ (ఎన్ఏఎల్‌సీఓ)...కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 42

1. జూనియర్ ఫోర్‌మన్(షార్ట్ ఫైర్ బ్లాస్టర్): 2 పోస్టులు
2. జూనియర్ ఫోర్‌మన్(ఓవెర్‌మన్/మైన్స్): 18
3. జూనియర్ ఫోర్‌మన్(ఎలక్ట్రికల్): 5
4. జూనియర్ ఫోర్‌మన్(సర్వేయర్): 5
5. జూనియర్ ఫోర్‌మన్(సివిల్): 2
6. ల్యాబొరేటరీ అసిస్టెంట్ గ్రేడ్-3: 2
7. డ్రెస్సర్ కమ్ ఫస్ట్ ఎయిడర్: 4
8. నర్స్ గ్రేడ్-3: 4

అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, బీఎస్సీ నర్సింగ్, హెచ్ఎస్సీ, డిప్లొమా(సివిల్ ఇంజనీరింగ్/మైనింగ్, మైనింగ్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల పని అనుభవం ఉండాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 18

దరఖాస్తు ఫీజు: రూ.100

వెబ్‌సైట్: https://nalcoindia.com

The Secret of Work National Level Scholarship Test

SCHOLARSHIP ALERT

Description: The Secret of Work National Level Scholarship Test 2024 is a competition organised by the Aaryajanani Trust (NGO) in association with Ramakrishna Math, for all youth aged between 18 and 30, regardless of qualifications or nationality.

Eligibility: Open for students aged between 18 to 30 years.

Prizes & Rewards: Up to 50,000 (one-time)

Last Date to Apply: 15-02-2024

Application mode: Online only

Short Url: www.b4s.in/aj/SWRN1

Narotam Sekhsaria Scholarship Programme

Description: Narotam Sekhsaria Scholarship Programme 2024 is a merit-based scholarship initiative of the Narotam Sekhsaria Foundation (a non-profit organisation set up by an endowment from Mr. Narotam Sekhsaria) to financially support meritorious Indian students who are willing to pursue higher studies from top-ranking institutions in India and abroad.



Eligibility: Open for Indian citizens under 30 (as of January 31st, 2024) who have completed or are nearing completion of their graduate degree from an accredited Indian university. Applicants must have enrolled in postgraduate degrees at top institutions in India or abroad, starting Fall 2024. Even applicants awaiting university acceptance can apply, but the scholarship is conditional upon securing admission.

Prizes & Rewards: Interest-free scholarship loan and mentorship guidance.

Last Date to Apply: 14-03-2024

Application mode: Online Only

Short Url: www.b4s.in/aj/NSP6

National Institute of Public Co-operation and Child Development Internship

Description: National Institute of Public Cooperation and Child Development Internship 2024 is an opportunity offered by the National Institute of Public Cooperation and Child Development (NIPCCD), New Delhi, for post-graduate and research students. This programme aims to familiarise interested and motivated students with the overall process of training and research in Women & Child Development schemes and programs.

Eligibility: Open for post-graduate or research students pursuing studies at various universities and recognized research institutes.

Prizes & Rewards: A monthly honorarium of up to 5,000 and other incentives

Last Date to Apply: 31-03-2024

Application mode: via email or post to: NIPCCD, Coordination Unit, 5 Siri Institutional Area, Hauz Khas New Delhi - 110016 Email ID: pu-nipccd@gov.in

Short Url: www.b4s.in/aj/NIPC1

buddy4study.com

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్‌ఎల్ https://ejyothy.com/yUaTypSలో చదవండి.

నవ్య | చిత్రజ్యోతి



పద్మశ్రీ అవార్డ్ విజేతలకు చిరు సత్కారం

పద్మశ్రీ పురస్కారం పొందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య, స్థపతి ఎ.వేలు ఆనందాచారిలను పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత మెగాస్టార్ చిరంజీవి సోమవారం తన ఇంట్లో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న యక్షగాన కళారూపానికి జీవం పోస్తున్న సమ్మయ్యకు పద్మశ్రీ ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. చిత్తూరు జిల్లా వెన్నంపల్లికి చెందిన ఆనందాచారి స్థపతిగా దేవాదాయశాఖలో పనిచేశారు. అనేక ఆలయ నిర్మాణాలకు శిల్పకళా నైపుణ్యాన్ని అందించారు. శిల్పశాస్త్ర విషయాలను శిల్పకళాకారులకు నేర్పిస్తూ ఆయన చేస్తున్న సేవలను చిరంజీవి కొనియాడారు. ఇలాంటి కళారూపాలను గుర్తించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చిరంజీవిని సమ్మయ్య, ఆనందాచారి కూడా సత్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళలను కాపాడాలని ఇరువురూ కోరారు.

సెప్టెంబర్‌లో ఓజీ రాక



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఇమ్రాన్ హష్మీ ప్రతినాయక పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రం విడుదల తేదీ ఖరారైంది. సెప్టెంబర్ 27న 'ఓజీ' చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం మంగళవారం ప్రకటించింది.

1950ల నాటి ముంబై మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో సుజీత్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పవన్‌కల్యాణ్ శక్తిమంతమైన గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. గతంలో పవన్ కల్యాణ్-త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వచ్చిన 'అత్తారింటికి దారేది' చిత్రం కూడా సెప్టెంబర్ 27న విడుదలై ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది.



ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా కూతురు భవతరిణి ఇటీవలే అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. నటుడు మంచు మోహన్‌బాబు ఇళయరాజా ఇంటికి వెళ్లి ఆయన్ను ఓదార్చారు. ఈ విషయాన్ని మంగళవారం ఆయన సోషల్ మీడియాద్వారా తెలిపారు.

మనసుల్ని కదిలించే సినిమా ఇది



'ఈ సినిమాకోసం ఎక్కువరోజులు ప్రిపేర్ అయ్యాను. బ్యాండ్ కొట్టడం నేర్చుకున్నాను. కథతో కనెక్ట్ అవ్వడానికి సీన్స్ మళ్లీ మళ్లీ ప్రాక్టీస్ చేశాను. పాత్ర కోసం రెండు సార్లు గుండు గీయించుకున్నాను. నా రెండేళ్ల కష్టం ఈ సినిమా. మంచి ఫలితం వస్తుందని ఆశగా ఉన్నాను. అన్నారు హీరో సుహాస్. ఆయన కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండు'. శివాని నాగారం కథానాయిక. దుష్యంత్ కటినేని దర్శకుడు. వెంకటేశ్ మహా, ధీరజ్ మొగిలినేని కలిసి నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా సుహాస్ విలేకరులతో ముచ్చటించారు. 'దుష్యంత్ రాసిన కథ నన్ను కదిలించింది. రియల్‌లైఫ్‌లో తను చూసిన కొన్ని సంఘటనల స్ఫూర్తి ఈ కథలో ఉంది. లాక్‌డౌన్ టైమ్ కాబట్టి స్క్రిప్ట్‌ను బాగా స్టడీ చేసే అవకాశం దొరికింది. కథ మీద నమ్మకంతోనే గుండు గీయించుకున్నా. 2007లో జరిగే కథ ఇది. ఇంటర్వెల్ ఇరవై నిమిషాల ముందు వరకు సరదాగా సాగుతుంది. అక్కడ్నుంచి వేరే లెవల్‌కు వెళుతుంది. సెకండాఫ్ మొత్తం ఎమోషనల్ ఫీల్. 'కలర్ ఫొటో'ను మించిన హై ఎమోషన్ ఈ కథలో ఉంటుంది' అని చెప్పారు సుహాస్. ఇంకా మాట్లాడుతూ 'మనుషుల మధ్య అహం ఎలాంటి అడ్డుగోడలు సృష్టిస్తుంది? అనే ప్రశ్నకు సమాధానమే ఈ కథ. నేను, శరణ్య కవలలం. మాఇద్దరి పుట్టినరోజున జరిగిన సంఘటనలు మా జీవితాలను ఎలాంటి మలుపు తిప్పాయి అనేది ఈ మూవీలో కీలకంగా ఉండే అంశం. కథలోని చాలా సీన్స్ ప్రేక్షకులకు కనెక్ట్ అవుతాయి. వాస్తవానికి దగ్గరగా ఉంటాయి. ఫైనల్ కాపీ చూశాక సినిమాపై నమ్మకం కుదిరింది. ముఖ్యంగా శేఖర్‌చంద్ర నేపథ్య సంగీతం సినిమాను మరో రేంజ్‌కి తీసుకెళ్లింది. ఇందులో కథానాయికగా పరిచయం అవుతున్న శివానికి మంచి ఫ్యూచర్ ఉంది. మంచి నటి తను. సినిమా విషయంలో మేమంతా కాన్ఫిడెంట్‌తో ఉన్నాం. ఫిబ్రవరి 2న అందరూ థియేటర్‌కెళ్లి చూడాలని కోరుకుంటున్నా' అన్నారు సుహాస్.

'సంఘీ' తప్పుడు పదమని నా కూతురు అనలేదు



రజనీకాంత్

"సంఘీ' అనేది ఎవరి వ్యక్తిత్వాన్నీ కించపరిచే పదం కాదు, ఎవరినో అవమానించాలనే ఆలోచన నా కూతురు ఐశ్వర్యకు లేదు" అని రజనీకాంత్ అన్నారు. ఇటీవలే జరిగిన 'లాల్‌సలామ్' చిత్రం ప్రచార కార్యక్రమాల్లో ఐశ్వర్య 'నా తండ్రి సంఘీ కాదు' అంటూ ఐశ్వర్య చేసిన వ్యాఖ్యలను రజనీకాంత్ సమర్థించుకున్నారు. ఆ చిత్రం ఆడియో ఈవెంట్‌లో ఐశ్వర్య మాట్లాడుతూ 'ఈ మధ్యకాలంలో మా నాన్నని కొందరు 'సంఘీ' అంటూ విమర్శిస్తున్నారు. నా తండ్రి సంఘీ అయి ఉంటే 'లాల్‌సలామ్' లాంటి సినిమా చేసుండేవారు కాదు. ఒక రాజకీయ పార్టీకి మద్దతు ఇచ్చేవారిని 'సంఘీ' అంటారని తర్వాత తెలిసింది. ఈ వేదిక సాక్షిగా చెబుతున్నాను. మా నాన్న 'సంఘీ' కాదు. ఆయన అలాంటివారైతే నా 'లాల్ సలామ్'లో నటించేవారే కాదు' అని ఐశ్వర్య చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ జరుగుతోంది. హిందుత్వ వాదాన్ని బలపరచడం తప్పు ఎలా అవుతుంది అని నెటిజన్లు ఆమెను ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం కడప జిల్లాలో జరుగుతున్న 'వేట్టియాన్' సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్న రజనీకాంత్ ఈ వివాదంపై మీడియా ముందు స్పందించారు. 'నా కూతురు ఎక్కడా తప్పుగా మాట్లాడలేదు. 'సంఘీ' అనేది తప్పుడు పదం అని తను చెప్పలేదు. తన తండ్రిని ఆ ఉద్దేశంతో చూడొద్దు అని మాత్రమే చెప్పింది. 'ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వ్యక్తిని అలాంటి దృష్టితో ఎందుకు చూస్తున్నారు' అని ప్రశ్నించడం ఆమె ఉద్దేశం'అని చెప్పారు. 'లాల్‌సలామ్' సినిమాకు ఐశ్వర్య దర్శకురాలు కావడం వల్ల ఆ సినిమాకు ప్రచారం కల్పించేందుకే ఆమె ఇలాంటి వ్యాఖ్యలు చేశారా అని విలేకరులు అడగ్గా అలాంటి అవసరం తమకు లేదని కొట్టిపారేశారు. ఫిబ్రవరి 9న 'లాల్ సలామ్' చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది.

ఇల్లు కొందామనుకున్న డబ్బు ఈ సినిమాలో పెట్టా



సొహైల్

'పాషా లాంటి నిర్మాత దొరకడం నా అదృష్టం. సినిమా అంటే ప్యాషన్‌తో చాలా హార్డ్ వర్క్ చేసి ఈ సినిమా తీశారు. సగం సినిమా పూర్తయిన తర్వాత ఆర్థిక ఇబ్బందులు మొదలయ్యాయి. అప్పుడు మా నాన్న రిటైర్‌మెంట్ పైసలు, ఇల్లు కొందామని నేను దాచుకున్న డబ్బు ఈ సినిమాకు పెట్టా. నిర్మాత దిల్‌రాజుగారికి మా పరిస్థితి చెబితే 'తెలంగాణ నేను చూసుకుంటా. నువ్వు టెన్షన్ పడొద్దు' అని ధైర్యం చెప్పారు. ఆయనకు నా కృతజ్ఞతలు' అన్నారు 'బిగ్‌బాస్' సొహైల్. ఆయన హీరోగా నటించిన 'బూట్‌కట్ బాలరాజు' చిత్రం ఫిబ్రవరి 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా జరిగిన ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో ఆయన చాలా ఎమోషనల్ అయ్యారు. 'మనం జీవితంలో ఓడినా గెలిచినా ఏ తల్లికీ కొడుకు మీద ప్రేమ పోదు. అదే ఈ సినిమాలో అద్భుతంగా చూపించాం. ఇందులో ఫన్ ఎమోషన్ ఉంది. హీరోయిన్ మేఘలేఖ చక్కగా నటించడమే కాకుండా మా పరిస్థితిని అర్థం చేసుకుని సపోర్ట్‌గా నిలిచారు. దయచేసి ఈ సినిమాను థియేటర్‌లోనే చూడాలని అందరికీ శిరసు వంచి నమస్కరిస్తున్నాను' అన్నారు సొహైల్. చిత్ర దర్శకుడు శ్రీకోనేటి మాట్లాడుతూ 'కథ దగ్గర నుంచి సినిమా తయారయ్యే వరకూ ఈ ప్రయాణంలో బెక్కం వేణుగోపాల్ ఎంతో సహకరించారు. సొహైల్ ఈ సినిమాను తన భుజాల మీద వేసుకుని నడిపించారు. వినోదంతో పాటు మంచి భావోద్వేగం ఉన్న చిత్రమిది' అని చెప్పారు. సొహైల్ ఇమేజ్‌కి తగ్గ కథను ఎన్నుకున్నామనీ, యూత్, ఫ్యామిలీ ఆడియన్స్‌కు నచ్చేలా చిత్రాన్ని తీర్చిదిద్దామనీ బెక్కం వేణుగోపాల్ చెప్పారు. సొహైల్‌కు సినిమా అంటే చాలా ఇష్టం. అతనితో ఈ చిత్రం నిర్మించడం గర్వంగా ఉందని నిర్మాత పాషా చెప్పారు. ఈ కార్యక్రమంలో హీరోలు మంచు మనోజ్, సందీప్ కిషన్, రోషన్ కనకాల, విరాజ్ అశ్విన్, బ్రహ్మానందం, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తదితరులు పాల్గొని చిత్రం విజయం సాధించాలని కోరారు.

ముహూర్తం కుదిరింది



'అంటే సుందరానికి' లాంటి హిట్ చిత్రం తర్వాత నాని - దర్శకుడు వివేక్ ఆత్రేయ కలయికలో వస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం'. డీవీవీ దానయ్య నిర్మాత. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోంది. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. యాక్షన్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నానికి జోడీగా ప్రియాంక అరుళ్ మోహన్ నటిస్తున్నారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.

పదినిమిషాలకోసారి పగలబడి నవ్వుతారు



అపూర్వరావ్

'హ్యాపీ ఎండింగ్' ప్యూర్ యూత్‌ఫుల్ మూవీ. ఇందులో హ్యూమర్‌కి కొదవుండదు. ప్రతి పదినిమిషాలకోసారి పగలబడి నవ్వుకుంటారు' అంటున్నారు కథానాయిక అపూర్వరావ్. 'హ్యాపీ ఎండింగ్' సినిమా ద్వారా ఆమె కథానాయికగా పరిచయం అవుతున్నారు. యష్ పూరి హీరోగా, కౌశిక్ భీమిడి దర్శకత్వంలో యోగేశ్ కుమార్, సంజయ్‌రెడ్డి, అనిల్ పల్లాల ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 2న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా అపూర్వరావ్ విలేకరులతో మాట్లాడారు. 'మా నేటివ్ ప్లేస్ ఒంగోలు. నాకు నటనంటే పిచ్చి. ఇంట్లోవాళ్ల సహకారం లేదు. ఇక పట్టుబట్టి, వాళ్లను ఒప్పించి హైదరాబాద్‌లో దాదాఫాల్కే ఫిల్మ్‌స్కూల్‌లో జాయినై ట్రైనింగ్ తీసుకున్నాను. ఆ టైమ్‌లో పరిచయమైన కొందరు అసిస్టెంట్ డైరెక్టర్లు, వాళ్ల కామన్ ఫ్రెండ్స్ ద్వారా 'హ్యాపీ ఎండింగ్' ఆడిషన్స్‌కు వెళ్లే అవకాశం వచ్చింది. బాగా పర్‌ఫార్మ్ చేసే తెలుగమ్మాయి కోసం చూస్తున్న వాళ్లకు నేను నచ్చాను. అలా ఈ సినిమాలో అవకాశం దొరికింది. ఒక మంచి ఎంటర్‌టైనర్ ద్వారా పరిచయం అవుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది' అని చెప్పారు

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్‌ఎల్ https://ejyothy.com/H8CWAn4 లో చదవండి.



వెంకటపాలెం రైతు ధర్నా శిబిరంలో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు

సాగు చేసుకోలేక భూములివ్వలేదు

- ప్రభుత్వం అడిగితే రాష్ట్ర రాజధాని కోసం ఇచ్చాం
- మూడు ముక్కల ఆటతో నట్టేట ముంచాలని చూస్తే మట్టి కొట్టుకుపోవటమే
- 1505వ రోజుకు చేరిన రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, జనవరి 30: సాగు చేసుకోలేక మూడు పంటలు పండే భూములివ్వలేదని, ప్రభుత్వం రాష్ట్ర రాజధాని కోసం అడిగితే 33వేల ఎకరాలు ఇచ్చామని రాజధాని అమరావతి రైతులు పేర్కొన్నారు. మూడు రాజధానుల మూడు ముక్కల ఆటతో నట్టేట ముంచాలని చూస్తే పాలకులు మట్టి కొట్టుకుపోతారన్నారు. బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతుకూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు మంగళవారం నాటికి 1505వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుండి వారు మాట్లాడుతూ, ప్రభుత్వం మారినంత మాత్రాన చట్ట ప్రకారం చేసుకున్న ఒప్పందాలు రద్దు కావన్నారు. హైకోర్టు కూడా అమరావతిని అభివృద్ధి చేయాలనే చెప్పిందన్నారు. కానీ సీఎం జగన్‌రెడ్డి చట్టాలను అమలుచేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. అమరావతే రాష్ట్ర ఏకైక రాజధానిగా ప్రకటించి అభివృద్ధిని కొనసాగించాలన్నారు. ప్రభుత్వాలు ప్రజల కోసం పని చేయాలన్నారు. సీఎం జగన్‌రెడ్డి సొంత ప్రయోజనాల కోసం విశాఖ రాజధాని అంటున్నాడన్నారు. రాజ్యాంగంలో లేని మూడు రాజధానులు ఏపీలో రుద్దటం అవివేకమన్నారు. రాష్ట్ర సంపద అమరావతిని కాపాడుకుంటామన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలగించి బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలతో పాటు తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాలలో రైతుల ఆందోళనలు కొనసాగాయి.

మహోన్నత వ్యక్తి గౌతు లచ్చన్న

- ఎమ్మెల్యే సత్యప్రసాద్

వేమూరు, జనవరి 30: మహోన్నత వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న గౌడ్ అని రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ కొనియాడారు. మంగళవారం రాత్రి బాపట్ల జిల్లా వేమూరు మండలంలోని బలిజేపల్లిలో గౌతు లచ్చన్న విగ్రహాన్ని సత్యప్రసాద్ ఆవిష్కరించారు. ఈ జరిగిన సభకు టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు అధ్యక్షత వహించారు. సభలో సత్యప్రసాద్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర నుండి ఎగసిపడిన రాజకీయ కెరటం లచ్చన్న అన్నారు. జీవితాంతం బలహీనవర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయనను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు మద్రాసు రాష్ట్రం నుండి రావలసిన ఆస్తుల పంపకాలను పరిశీలించిన సభ్యుల్లో ఒకరుగా లచ్చన్న ఉండడం ఆంధ్రులైన మనందరం గర్వించదగ్గ విషయం అన్నారు. జైలు జీవితం, ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమాలలో చురుకైన పాత్ర, జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా నడిపిన ఉద్యమాలు ఉద్యమకారుడిగా, రాజకీయ నాయకుడిగా ఆయనను మహనీయుడిగా నిలబెట్టాయన్నారు. గ్రామంలో లచ్చన్న విగ్రహ ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ చూపిన కోగంటి బాలగంగాధర్(విశ్వం)ను సత్యప్రసాద్, ఆనందబాబులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్, ఆ పార్టీ జిల్లా మహిళా విభాగం కార్యదర్శి సోమరౌతు అనురాధ, టీడీపీ మండల అధ్యక్షుడు దండే వెంకట సుబ్బారావు, టీడీపీ నాయకులు డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు దొప్పలపూడి సుధాకర్, మాజీ ఎంపీటీసీ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నియోజకవర్గ టీడీపీ సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు సాంబశివరావు, దొప్పలపూడి రవి, పార్టీ నాయకులు అమర్తలూరు చింతయ్య, గౌడ సంఘం నాయకులు, టీడీపీ, జనసేన పార్టీల వివిధ విభాగాల శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా పార్టీల శ్రేణులు అతిథులకు బైక్ ర్యాలీ ద్వారా ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అన్నదానం చేశారు.


బలిజేపల్లిలో గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రసాద్, మాజీ మంత్రి ఆనందబాబు

హోమ్ ఓటింగ్ విధానంపై అవగాహన పెంచాలి

- రాష్ట్ర ఈవీఎం కేంద్రాల నోడల్ అధికారి హరేంద్రనాథ్

బాపట్ల, జనవరి 30: హోమ్ ఓటింగ్ విధానం త్వరలో అమలులోకి రానుందని, ఈ విధానం అమలుపై అధికారులు జాగ్రత్త వహించాలని ఎన్నికల కమిషన్ అదనపు సీఈవో, రాష్ట్ర ఈవీఎం కేంద్రాల నోడల్ అధికారి హరేంద్రనాథ్ తెలిపారు. ఎన్నికల నిర్వహణపై జిల్లాస్థాయి నోడల్ అధికారుల శిక్షణా కార్యక్రమం మంగళవారం బాపట్ల కలెక్టరేట్‌లో జరిగింది. తదుపరి ఈవీఎం గోదాంల భద్రత, సీసీకెమెరాల పనితీరు, సంబంధిత దస్త్రాల నిర్వహణను కలెక్టర్ పి.రంజిత్‌బాషాతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన విధానంపై ఓటర్లకు విస్తృత అవగాన కలిగించాలని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో సమస్యలు ఉత్పన్నం కాకుండా నోడల్ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు.

ఎన్నికల నిర్వహణలో తప్పులు జరిగితే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని బాపట్ల కలెక్టర్ రంజిత్‌బాషా స్పష్టం చేశారు. ఎన్నికల కంట్రోల్ రూమ్, వెబ్‌సైట్‌ల నిర్వాహణపై అవగాహన ఉండాలన్నారు సమావేశంలో అడిషనల్ ఎస్పీ పీ మహేష్, డీఆర్‌వో పీ వెంకటరమణ, ఆర్డీవో గంధం రవీందర్, డ్వామా పీడీ డాక్టర్ బీ అర్జునరావు, ఏవో కే గోపికృష్ణ, ఎన్నికల విభాగ పర్యవేక్షకులు కృష్ణకాంత్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


బాపట్ల మార్కెట్‌యార్డులో ఈవీఎం గోదాంను పరిశీలిస్తున్న రాష్ట్ర ఈవీఎం కేంద్రాల నోడల్ అధికారి హరేంద్రనాథ్, కలెక్టర్ రంజిత్‌బాషా

నష్టపోయిన పసుపు రైతులను ఆదుకోవాలి

- జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

కొల్లిపర, జనవరి 30: దుగ్గిరాల కోల్డ్ స్టోరేజీలో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం కొల్లిపరలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోల్డ్‌స్టోరేజీలో జరిగిన అగ్నిప్రమాదం వలన సుమారు రూ.80కోట్ల నుంచి రూ.100కోట్ల వరకు నష్టం జరిగినట్లు తెలుస్తుందన్నారు. నష్టపోయిన రైతుల పక్షాన జనసేన కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. రైతులు పసుపును నిల్వ పెట్టుకునేందుకు ఏ మండలానికి ఆ మండలంలో కోల్డ్‌స్టోరేజీ ఏర్పాటు చేయాలన్నారు. రాబోయే రోజుల్లో కొల్లిపర మండలంలో అనేక కార్యక్రమాల్లో విస్తృతంగా పర్యటించనున్నట్లు తెలిపారు. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునే విధంగా మంచి ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు తెలియజేశారు. సమావేశంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు యర్రు వెంకయ్యానాయుడు, నాయకులు భీమవరపు కిశోర్‌రెడ్డి, పెరికల రాంబాబు, బొంతు హరికృష్ణ, నీలం పూర్ణ, పసుపులేటి మురళికృష్ణ, బండారు రవికాంత్, దివ్వెల మధుబాబు, గుంటూరు కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ మనోహర్

క్రోసూరులో అగ్ని ప్రమాదం

- 250 క్వింటాళ్ళ గుడ్డి పత్తి దగ్ధం
- రూ 18 లక్షల నష్టం

క్రోసూరు, జనవరి 30: క్రోసూరులో కూరపాటి సైదాకు చెందిన పత్తి గోడౌన్ మంగళవారం అగ్ని ప్రమాదానికి గురైంది. గోడౌన్‌లో ఉన్న 250 క్వింటాళ్ళ గుడ్డి పత్తి పూర్తిగా అగ్నికి ఆహుతైంది. నష్టం రూ.18లక్షల వరకు ఉంటుందని బాధితుడు తెలియజేశారు. కూరపాటి సైదా గుడ్డి పత్తి, పాత ఇనుము వ్యాపారం చేస్తూ ఉంటాడు. క్రోసూరు సెంటర్‌లో తన ఖాళీ స్థలంలో పత్తితో పాటు పాత ఇనుప సామాన్లను కూడా నిల్వ చేశాడు. ఈ క్రమంలో హఠాత్తుగా మంటలు చెలరేగి పత్తి గోడౌన్‌తో పాటు ఇతర సామాన్లు కూడా దగ్ధమయ్యాయి. కూరపాటి సైదాకు చెందిన నివాస గృహం కూడా పాక్షికంగా దెబ్బతిన్నది. స్థానికంగా ఓ వ్యక్తి అంతిమయాత్ర సందర్భంగా బాణసంచా కాల్చటంతో తారా జువ్వ గోడౌన్‌పై పడిందని కొందరు, షార్ట్‌సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగిందని మరి కొందరు కారణాలుగా చెపుతున్నారు. క్రోసూరు, సత్తెనపల్లి కేంద్రాలకు చెందిన అగ్నిమాపక శకటాలు మంటలను ఆర్పివేశాయి. క్రోసూరు నడిబొడ్డున అగ్ని ప్రమాదం సంభవించటంతో చుట్టుపక్కల షాపులవారు, గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించటం వల్ల ఇతర దుకాణాలకు మంటలు వ్యాపించకుండా అడ్డుకోగలిగారు. రెవెన్యూ అధికారులు సంఘటనా ప్రాంతాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేసే పనిలో నిమగ్నమయ్యారు.


తగలబడుతున్న పత్తి గోడౌన్

రా.. కదలిరా సభ ప్రజా తిరుగుబాటుకు సంకేతం


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

- ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

పొన్నూరుటౌన్, జనవరి 30: రా.. కదలిరా సభకు అశేష జనం హాజరు అవటం వైసీపీ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటుకు నిదర్శనం అని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ విజయవంతానికి కృషి చేసిన టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సభను విఫలం చేయాలని అధికార వైసీపీ ఎన్నో కుట్రలకు పాల్పడిందని ఆరోపించారు. నియోజకవర్గంలోని మూడు మండలాల డ్వాక్రా అధికారులు, మెప్మా రిసోర్స్‌పర్సన్స్ సభలకు వెళ్లితే ఆసరా చెక్కులు, ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్లు నిలిపివేస్తామని బెదిరింపులకు పాల్పడారని ఆరోపించారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినప్పటికి మహిళలు పెద్దఎత్తున సభకు తరలివచ్చారన్నారు. సభకు వచ్చిన మహిళలను వేధించటం కానీ, పథకాలను నిలుపుదల చేయటం కానీ జరిగితే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పథకాలు నిలిపివేస్తే రాబోయే రోజులో టీడీపీ అధికారంలోకి రాగానే ఆ మహిళలకు న్యాయం చేస్తామన్నారు. జనసేన పొలిట్‌బ్యూరో సభ్యుడు బోనబోయిన శ్రీనివాస్‌యాదవ్, జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, వడ్రాణం మార్కండేయబాబు ప్రసంగాలు వైసీపీ అరాచకాలను నిలదీసేలా సాగాయన్నారు. పార్లమెంట్ పరిధిలో ఒకే ఒక సీటులో ఆర్యవైశ్యుడైన టీడీపీ నాయకుడు గెలుపొందితే అతనిని కూడా ప్రలోభపెట్టి జగన్‌రెడ్డి తనవైపు తిప్పుకున్నాడని ఆరోపించారు. నమ్మించి అవసరం తీరాక టిక్కెట్ లేదని ఆ ఆర్యవైశ్యుడిని నట్టేట ముంచారన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే ప్రకృతి వనరులను పెద్దఎత్తున దోచుకున్నాడని ఆరోపించారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు కలిసి ముందుకు సాగుతామన్నారు. ముఖ్యంగా పోలీసుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ సభ నిర్వహణ, సభకు వచ్చే వేలాది మంది ప్రజానీకం గురించి జిల్లా ఎస్పీని కలిసి పలుమార్లు వివరాలు అందించారన్నారు. పోలీస్ బందోబస్తును కోరితే ఇచ్చామని చెబుతున్న పోలీసులు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించకపోవటం వల్ల పెద్దఎత్తున వాహనాలు రహదారులపై నిలిచిపోయి ప్రజలు సభకు హాజరు కాలేక ఇబ్బందులు పడ్డారన్నారు. అదే జగన్‌రెడ్డి సభలకు పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఇస్తారని, రవాణా శాఖ అధికారులే దగ్గర ఉండి స్కూల్ బస్సులను సభలకు కేటాయిస్తారని ఆరోపించారు. రానున్న రోజులో టీడీపీ, జనసేన ప్రభుత్వం ఏర్పడుతుందనే దానికి రా..కదలిరా సభ విజయవంతం కావటమే నిదర్శనం అన్నారు. సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు వైసీపీకి చెంపపెట్టు

- మాజీ ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, జనవరి 30: చంద్రబాబునాయుడుపై అక్రమంగా పెట్టిన కేసులలో ఒకటైన ఇన్నర్ రింగ్‌రోడ్డు విషయంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టులాంటిదని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబునాయుడును ఇబ్బంది పెట్టాలని చూస్తున్న వైసీపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పుతో ఇకనైనా కనువిప్పు కలగాలని కోరారు. అధికారగణంతో జగన్‌రెడ్డి పెట్టిన తప్పుడు కేసుల్లో ఎప్పటికైనా చంద్రబాబుకే న్యాయం జరుగుతుందన్నారు. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు సమర్థించిందని, సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలకు సీఎం జగన్, వైసీపీ నాయకులు సిగ్గుపడాలన్నారు. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్ర ప్రజలు చంద్రబాబు వెన్నంటే వుంటారన్నారు. టీడీపీకి ఐదు కోట్ల ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు అని యరపతినేని తెలిపారు. నేషనల్ క్రైం రికార్డుల నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ మహిళలపై 43శాతం నేరాలు పెరిగాయని, దేశంలో మహిళలపై జరుగుతున్న నేరాలలో ఆంధ్రప్రదేశ్ 6వ స్థానంలో వుండగా, ఏపీలో ప్రతిరోజు 70 కేసులు నమోదవుతున్నాయన్నారు. ఇన్ని జరుగుతున్నా సంబంధిత మహిళా మంత్రులు నోరు మెదపకపోవడం సిగ్గుచేటన్నారు. నిరుద్యోగిత రేట్‌లలో ఏపీ మొదటి స్థానంలో వుందన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, భూమిపట్టాదారు చట్టం రద్దు చేయబడుతుందని, అన్యాక్రాంతమైన భూములను యజమానులకు అప్పగించేందుకు ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేస్తుందన్నారు. టీడీపీ, జనసేన ప్రభుత్వంలో 18 ఏళ్ల నిండిన మహిళలకు మహాశక్తి, ఆడబిడ్డనిధి, దీపం పథకాలను అందజేస్తామన్నారు. వైసీపీపై అసంతృప్తితో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎంఎల్‌సీలే పార్టీని వీడుతున్నారన్నారు.

జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబు వెంటే ప్రజలు

- టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు

నరసరావుపేట టౌన్, జనవరి 30: అధికార దుర్వినియోగంతో జగన్‌రెడ్డి అండ్ కో మచ్చలేని చంద్రబాబునాయుడుపై ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా రాష్ట్ర ప్రజలు చంద్రబాబునాయుడు వెంటే ఉన్నారని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులో ఎదురుదెబ్బ తగిలిందని సుప్రీంకోర్టు తీర్పు జగన్‌రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు. సుప్రీంకోర్టు వాఖ్యలకు జగన్‌రెడ్డి, వైసీపీ నాయకులు సిగ్గుపడాలని అన్నారు. ఆలస్యమైనా అంతిమంగా నిజం గెలుస్తుందన్నారు. జగన్‌రెడ్డి అసమర్ధ పాలనతో రాష్ట్రం 13 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. దేశంలో మహిళలపై నేరాలలో ఏపీ ఆరో స్థానంలో ఉందన్నారు. వైసీపీ నాయకులపై వ్యతిరేకత ఉందన్న కారణంతో ఒక సీటు నుంచి మరోసీటుకు మార్చుకుంటున్నారని, కానీ రాష్ట్రప్రజలు జగన్‌రెడ్డినే మార్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. 18 ఏళ్ళు నిండిన మహిళలకు మహాశక్తి పథకం కింద ఆడబిడ్డ నిధిగా నెలకు రూ.1500, దీపం పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు.

గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు(విద్య), జనవరి 30: ఉమ్మడి గుంటూరు జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను సాంఘిక సంక్షేమశాఖ గురుకులాల్లో 5వ తరగతి, జూనియర్ ఇంటర్మీడియట్ నందు ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ కె.పద్మజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో ఉన్న 21 సాంఘిక సంక్షేమశాఖ గురుకులాల్లో ప్రవేశంకోసం అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశపరీక్ష ద్వారా ఎంపిక నిర్వహిస్తామని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 23లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు 5వ తరగతిలో ప్రవేశం కోసం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 1-9-2011 నుంచి 31-08-2015 మధ్య జన్మించి ఉండాలి. ఓసీ, బీసీ, ఎస్సీ కన్వర్టెడ్ క్రిస్టియన్స్ బీసీ-సీ విద్యార్థులు 1-9-2013 నుంచి 31-8-2015 మధ్య జన్మించి ఉండాలని సూచించారు. సంబంధిత జిల్లాలో విద్యార్థులు 3వ తరగతి, 4వ తరగతి 2023-24 సంవత్సరాల్లో ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో పూర్తిచేసి ఉండాలి. అదేవిధంగా తండ్రి, సంరక్షకుని సంవత్సర ఆదాయం రూ.లక్షకు మించి ఉండరాదని తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుకోసం https://apbra gcet. apcfss.in అనే వెబ్‌సైట్‌లో సంప్రదించాలని జిల్లా కో ఆర్డినేటర్ సూచించారు.

సుప్రీంకోర్టు తీర్పుతో వైసీపీ నాయకులు సిగ్గుపడాలి

పెదకూరపాడు, జనవరి 30: సుప్రీంకోర్టు తీర్పు జగన్‌రెడ్డి ప్రభుత్వానికి చెంప పెట్టు అని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో జగన్‌రెడ్డి ప్రభుత్వానికి ఎదురు దెబ్బతగిలిందన్నారు. చంద్రబాబుకు ముందస్తు బెయిల్ రద్దుచేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిందన్నారు. అధికార గర్వంతో జగన్‌రెడ్డి అండ్ కో పెట్టినవి తప్పుడు కేసులని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైందన్నారు. సుప్రీంకోర్టు వ్యాఖ్యలకు జగన్‌రెడ్డి, వైసీపీ నాయకులు సిగ్గు పడాలన్నారు. ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడు తూ ప్రజాధనాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందన్నారు. వైసీపీపై అసంతృప్తితో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎంఎల్‌సీలు పార్టీని వీడుతున్నారని, పార్టీలో జగన్ తన ఆధిపత్యాన్ని కాపాడుకోవటానికి ఎమ్మెల్యేలను, ఎంఎల్‌సీలను పావులుగా వాడుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని, అధికారంలోకి వచ్చేది టీడీపీ, జనసేన ప్రభుత్వమేనన్నారు.

అధికార పార్టీ, పోలీసుల వేధింపులతోనే

దుర్గారావు ఆత్మహత్య

- మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు అర్జున

విజయపురిసౌత్, జనవరి 30: అధికారపార్టీ, పోలీసుల వేధింపులతోనే వెల్దుర్తి మండలంలో మత్స్యకారుడు దుర్గారావు ఆత్మహత్య చేసుకున్నాడని మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నడికుడితి అర్జున అన్నారు. మంగళవారం మండలంలోని విజయపురిసౌత్‌లో దుర్గారావు కుటుంబసభ్యులను ఆయన పరామర్శించి మాట్లాడారు. చేపల వేటతో జీవించే నిరుపేద కుటుంబాలపై కేసులు పెట్టి వేధించడం దారుణమన్నారు. దుర్గారావు మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలన్నారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మృతుని కుటుంబసభ్యులను ఫోన్లో పరామర్శించారు. కార్యక్రమంలో రమేష్, కొప్పుల రవీంద్ర, రామ్ ప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుర్రి శివారెడ్డి, సింహాచలం, నేరేటి వీరాస్వామి యాదవ్, వజ్రం నాయక్, గుండాల శ్రీను, జనసేన అధ్యక్షుడు రాహుల్, ఎరిపల్లి వెంకటేశ్వర్లు, మైలపల్లి అప్పలరాజు, ఆడెపు కోటయ్య, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అర్జున

గుంటూరు మిర్చియార్డులో ధరలు ఇలా...

గుంటూరు, జనవరి 30(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 1,30,851 టిక్కీల మిర్చి విక్రయానికి రాగా అందులో 1,25,366 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయమార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 72,581 టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఇలా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			సూపర్ 10	14000	14000
334	9500	20000	నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
నెంబరు.5	12000	20000	తేజ	8000	20500
273	12500	15500	బ్యాడిగి	9500	19700
341	9500	19500	దేవనూరుడీలక్స్	11000	19000
4884	13500	17500	తెల్లకాయలు	5000	13000

వివాహిత అనుమానాస్పద మృతి


ఓర్చు జ్యోతి మృతదేహం

బెల్లంకొండ, జనవరి 30: అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం దుర్గి మండలం కొలగుంట్ల గ్రామానికి చెందిన జ్యోతికి సుమారు ఆరు సంవత్సరాల క్రితం బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన ఓర్చు సురేష్‌తో వివాహమైంది. భార్య, భర్తల మధ్య కొన్ని రోజుల నుంచి చిన్న చిన్న గొడవలు జరుగుతున్నాయి. సోమవారం ఉదయం 6 గంటల సమయంలో జ్యోతి కడుపు నొప్పితో మృతి చెందినట్లు భర్త సురేష్ చెబుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అనుమానాస్పదంగా మృతి చెందిందని, మెడకు వైరుతో బిగించి చంపినట్లుగా ఉందని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జ్యోతి అనారోగ్య కారణాలతో మృతి చెందినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు. మృతురాలు జ్యోతికి పరిమళరావు, అక్షయ అనే ఇరువురు సంతానం ఉన్నారు.

జడ్పీలో స్థాయి సంఘం సమావేశాలు



స్థాయి సంఘం సమావేశాలు నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా

గుంటూరు సిటీ, జనవరి 30: ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్‌లో మంగళవారం 10వ స్థాయి సంఘం సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశాలకు జడ్పీ సీఈఓ జె.మోహన్‌రావు, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన జెడ్పీటీసీ సభ్యులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	119, 127, 138
చికెన్ విత్ స్కిన్	226.00
చికెన్ స్కిన్ లెస్	236.00

పల్నాడు వార్తలు

మాచర్ల • గురజాల • సత్తెనపల్లి • పెదకూరపాడు

ఓటర్ల జాబితాలో లోపాలు గుర్తించాలి

● పార్టీ శ్రేణులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ



టీడీపీ బూత్‌స్థాయి ఇన్‌చార్జ్‌లకు శిక్షణ ఇస్తున్న పాండురంగ శ్రీను

పిడుగురాళ్ల, జనవరి 30 : ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాలో తప్పులను పరిశీలించడంతో పాటు ఆ పరిధిలోని ఓటర్లతో ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ మొండి వైఖరిని వివరించాల్సిన సమయం మొదలైందని టీడీపీ కేంద్ర కార్యాలయ ఐటీ శిక్షకుడు ఎం.మల్లిబాబు తెలిపారు. పిడుగురాళ్ల టీడీపీ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయిలో పోలింగ్ బూత్‌ల ఇన్‌చార్జ్‌లు, పార్టీ శ్రేణులకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ, ఓటర్ సర్వేపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐటీ నిపుణుడు అప్పారావు, పచ్చా సుధీర్, రాపర్ల రమేష్, కనుమూరి లక్ష్మీ, కొల్లి గంగాధర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● దాచేపల్లి, జనవరి 30: ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలపై బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు మరింత నిశితంగా పరిశీలించి లోపాల సవరణకై చర్యలు తీసుకోవాలని కోరారు. మంగళవారం నారాయణపురంలోని టీడీపీ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ సెంటర్ నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ భవిష్యత్‌కు గ్యారంటీ, ఓటర్ పరిశీలన, ఐటీడీపీ, బీసీ రక్షణ చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రవీణ్‌నాయక్ ఓటర్ల జాబితా పరిశీలనలో ఏ విధంగా లోపాలను సేకరించవచ్చో ఉదాహరణలతో సహా వివరించారు. సమావేశంలో ఐటీడీపీ జిల్లా అధ్యక్షులు అడుసుమల్లి అప్పారావు, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి కనుమూరి లక్ష్మీ, వీరాంజనేయులు, మద్దిరాల గంగాధర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ చింతపల్లి హసన్‌అహ్మద్, అక్కినపల్లి బాలయ్య, బెల్లంకొండ భద్రి, తంగెళ్ల శ్రీనివాసరావు, నర్రా పుల్లయ్య, గోళ్ల నారాయణ, బుర్రి సైదయ్య, బుర్రి కొండలు, వేముల కృష్ణ, షేక్ మహ్మద్ రఫీ ఉన్నారు.

బ్రాహ్మణపల్లిలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ

పిడుగురాళ్ల, జనవరి 30 : బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ పథకం ప్రచారంలో భాగంగా మంగళవారం బ్రాహ్మణపల్లి, పట్టణంలోని 6వ వార్డులో మహాశక్తి, తల్లికి వందనం, దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల గురించి తెలుగు మహిళా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాదర్తి రాజేశ్వరి, మండల మహిళా అధ్యక్షురాలు పర్చూరి వెంకటరమణ వివరించారు. ఈ కార్యక్రమంలో రావి వెంకటరమణ, షేక్ నాగుర్‌బి, కాటూరి కల్యాణి, ఉప్పల అరుణకుమారి, నంద్యాల అరుణకుమారి, మామిడాల పార్వతితో పాటు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణ పరిధిలోని 6వ వార్డులోనూ బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు చల్లగుండ్ల సీత ఆధ్వర్యంలో రెండవ రోజు కొనసాగింది. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు కలిగే ప్రయోజనాలను సీత వివరించారు. ఈ కార్యక్రమంలో గద్దె రమణ, కోమటినేని లక్ష్మీ, దియ్యా విజయ, వున్నం లింగావతి, నల్లాటి పార్వతి, బిజిలి అంజలి, శారద, వున్నం భారతి, చల్లా అంజమ్మ, బిఖలి వెంకటరావు, సురేష్, అశోక్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సాధారణ సమావేశం

పిడుగురాళ్ల, జనవరి 30 : పురపాలక సంఘం సాధారణ సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు జరుగనున్నదని ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్ కొమ్ము ముక్కంటి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగే సమావేశానికి అధికారులు, సంబంధిత కౌన్సిలర్లు హాజరుకావాలని ముక్కంటి తెలిపారు.

చింతలపూడి ట్రస్టు ద్వారా సేవ

మాచవరం, జనవరి 30: చింతలపూడి ట్రస్టు ద్వారా ఆర్థికంగానే కాకుండా అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ట్రస్టు వ్యవస్థాపకుడు చింతలపూడి శ్రీనివాసరావు తెలిపారు. మాచవరంలోని షాదీఖానాలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కష్టపడి నేను సంపాదించిన దానిలో ఎంతో కొంత ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం కొంతమందికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ రాగిడి నరేష్, పల్నాడు హాస్పటల్ వైద్యులు చింతలపూడి అశోక్‌కుమార్, స్థానిక ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

డబుల్ ఓట్లు ఎప్పుడు తొలగిస్తారు

● ఆర్డీవోని ప్రశ్నించిన టీడీపీ నేతలు

గురజాలటౌన్, జనవరి 30 : ఎన్నికలు దగ్గర పడుతున్నాయి.. ఇంకా గురజాల నియోజకవర్గంలో డబుల్ ఎంట్రీలు, చనిపోయిన వారి ఓట్లు తొలగించలేదు.. ఓటర్ల జాబితాలో చాలా తప్పులు ఉన్నాయి.. ఇంకెప్పుడు తొలగిస్తారంటూ టీడీపీ నేతలు ప్రశ్నించారు. పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి అధ్యక్షతన డోర్ టు డోర్ వెరిఫికేషన్ సలహాలు, సూచనలకై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని డబుల్ ఎంట్రీ, చనిపోయిన వారి ఓట్లు తొలగించాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మీసాల దానియేలు, కమిషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్ నేలవల్లి వరలక్ష్మి బొల్లయ్య, హసన్ అహ్మద్, అక్కినపల్లి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

మాచర్ల, జనవరి 30: స్రెక్ట్రమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ (ఒలింపియాడ్) ఆధ్వర్యాన నిర్వహించిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో పట్టణంలోని ఆదర్శ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. పదో తరగతి విద్యార్థి శీలం మహేష్ ప్రథమ స్థానం, గోవరపు కీర్తన, తొమ్మిదవ తరగతి విద్యార్థి పరిమళ జగన్ ద్వితీయస్థానాల్లో నిలిచారు. అలాగే అర్షక్, ఆషిక్, నీలిమా, సందీప్, అర్షియా, అజీజా, నేహా పుష్యమిలు తమ సత్తా చాటారు. పాఠశాలలో మంగళవారం విద్యార్థులను హెచ్ఎం కోలా ఝాన్సీ, ఉపాధ్యాయులు అభినందించారు.





సభలో మాట్లాడుతున్న టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, హాజరైన నేతలు

వైసీపీ పాలనలో బీసీలకు తీవ్రనష్టం

● పేదలకు, పిన్నెల్లి బ్రదర్స్‌కు మధ్య యుద్ధం

● నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి

మాచర్ల, జనవరి 30 : వైసీపీ పాలనలో బీసీలు తీవ్రంగా నష్టపోయారని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. పట్టణంలో మంగళవారం మాచర్ల పట్టణ, రెంటచింతల మండలాల పరిధిలో నిర్వహించిన జయహో బీసీ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సైకో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో బీసీలపై దాడులు పెరిగాయన్నారు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించిన నాటి నుంచి బీసీల అభ్యున్నతికి 24 శాతం రిజర్వేషన్ కల్పించారని, దాన్ని చంద్రబాబు 34 శాతానికి పెంచారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ 24 శాతంకు తగ్గించి సుమారు 16 వేల మంది బీసీలను రాజ్యాధికారంకు దూరం చేశారని, ఏ కార్పొరేషన్‌కూ కూడా నిధులు కేటాయించలేదని అన్నారు. వెల్దుర్తి మండలం గుండ్లపాడులో బీసీ నేత తోట చంద్రయ్యను, దుర్గి మండలం జంగమహేశ్వరపాడులో కంచర్ల జల్లయ్యను హత్య చేసింది వైసీపీ నేతలు కాదా అని ప్రశ్నించారు. ఆదివారం టీడీపీ నేత, మత్స్యకారుడు దుర్గారావు బలవన్మరణానికి వైసీపీ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 75 మంది బీసీలను వైసీపీ ప్రభుత్వం హతమార్చిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే బీసీలకు రక్షణ చట్టాన్ని చేస్తామని చెప్పారు. సెంటిమెంట్ రాజకీయాలకు జగన్‌మోహన్‌రెడ్డి బ్రాంచ్ అంబాసిడర్‌గా మారారన్నారు. కోడి కత్తి శ్రీను డ్రామా దగ్గర నుంచి సొంత బాబాయి హత్య వరకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి జనాన్ని నడిసంద్రంలో ముంచారన్నారు. తమకు సామాన్య ప్రజలే స్టార్ క్యాంపెనర్లు అన్నారు. కరోనా సమయంలో రూ.50 ఉన్న క్వార్టర్‌ను రూ.250కు అమ్ముకున్నారన్నారు. సర్పంచ్‌లను ఏకగ్రీవం చేసి పనులు చేయకుండా నిధులు డ్రా చేశారన్నారు. వైసీపీ నాయకులు కార్యకర్తలపై నమ్మకం లేక మైసమ్మ వద్ద వేటలు కోసి ప్రమాణాలు చేయించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికలు పేదలకు, పిన్నెల్లి బ్రదర్స్‌కు మధ్య యుద్ధమని అన్నారు. ముందుగా మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సదస్సులో టీడీపీ క్రమశిక్షణ కమిటి సభ్యుడు గుంటుపల్లి నాగేశ్వరరావు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమేకల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ మద్దిరాల గంగాధర్, చంద్రశేఖర్, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మున్నా రాంబాబు, పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, నేరేటి వీరాస్వామి యాదవ్, బాలశౌరి, బాబుఖాన్, కొమెర అనంతరాములు, షంబోజు వేణు, గుండాల శ్రీనివాసరావు, బ్రహ్మయ్య, జానీ, పుల్లయ్య, అంజి, వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, లక్ష్మీనారాయణ, తిక్కా కొండలు, దుర్గాకుల ప్రసాద్, పాపమ్మ, కృష్ణ, జానయ్య, రామకృష్ణ, లాలా తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

మాచర్ల, జనవరి 30: మండలంలోని తాళ్లపల్లికి చెందిన ఎస్టీ కుటుంబాలు మంగళవారం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. మాచర్లలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కాపు జేఏసీ అధ్యక్షుడు బ్రహ్మనాయుడు, గుండాల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

జయహో బీసీకి భారీగా తరలివెళ్లిన నేతలు

రెంటచింతల, జనవరి 30 : టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి నేతృత్వంలో మంగళవారం మాచర్లలో నిర్వహించిన జయహో బీసీ సదస్సుకు టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి నేతృత్వంలో ప్రతి గ్రామం నుంచి నేతలు తరలివెళ్లారు.

నేడు వెల్దుర్తిలో జయహో బీసీ

వెల్దుర్తి, జనవరి 30 : వెల్దుర్తిలో బుధవారం టీడీపీ ఆధ్వర్యాన జయహో బీసీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరుకానున్నారు.

ప్రభుత్వ వైద్యాధికారి మృతి

దుర్గి, జనవరి 30 : దుర్గిలోని ప్రభుత్వ వైద్యశాలలో ఐదేళ్లుగా వైద్యాధికారిగా పని చేస్తున్న డాక్టర్ సతీష్ గుండెపోటుతో మరణించారు. సోమవారం రాత్రి స్థానికంగా ప్రైవేటు ఆసుపత్రిలో టాయిలెట్‌కు వెళ్లి గదిలోనే గుండెపోటుతో కుప్పకూలిపోయారు. ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో గుర్తించిన రోగులు పోలీసులకు సమాచారం అం దించారు. ఎస్ఐ కోటయ్య సంఘటనా స్థలానికి చేరుకొని గది తలుపు తెరిచి చూడగా డాక్టర్ సతీష్ మరణించి ఉన్నారు. డా క్టర్ సతీష్ మృతికి మండల ప్ర జలు సంతాపం వ్యక్తం చేశారు.

ఏపీఎన్జీవోస్ సంతాపం

రెంటచింతల, జనవరి 30 : కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడంలో లక్ష్యాన్ని అధిగమించి కలెక్టర్ ద్వారా పలుమార్లు అవార్డులు పొందిన దుర్గి పీహెచ్‌సీ డాక్టర్ సతీష్ ఆకస్మిక మృతికి ఏపీఎన్జీవోస్ నేతలు తీవ్ర సంతాపాన్ని, దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో గురజాల ఏపీఎన్జీవో అసోసియేట్ అధ్యక్షుడు కందిమళ్ల నాగరాజు, అధ్యక్షుడు హనుమంతురావు, సెక్రటరీ వేముల శ్రీనివాస్, అల్లం వాసు, అంకమ్మరావు ఉన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థానాలకు చేరుకోవాలి

మాచర్ల, జనవరి 30 : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన కృష్ణవేణి జూనియర్ కళాశాల యానివర్సరీలో ఆయన పాల్గొని మాట్లాడారు. గుంటూరు డైట్ కళాశాల సైకాలజీ ప్రొఫెసర్ సుగంధరావు మాట్లాడుతూ ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి పేదరికం అవరోధం కాదని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాతూరి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య, గుమ్మడి సుబ్బారావు, వి శ్రీనివాసరావు, వేణు, చిక్కాల శ్రీనివాసరావు, నక్కా లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఎంఈవో సురేష్‌కు సన్మానం

మాచర్ల రూరల్, జనవరి 30: పట్టణంలోని వీరభద్రాపురం పాఠశాలలో మంగళవారం ఎంఈవో అల్లి సురేష్‌ను మదర్‌థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యాన ఘనంగా సన్మానించారు. సురేష్ జిల్లా ఉత్తమ విద్యాశాఖాధికారిగా ఎంపికైన సందర్భాన్ని పురస్కరించుకొని దుశ్శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గాదె కిరీటిరెడ్డి, రెహానా, నిర్మలామేరి, నాగమణి, ఉషారాణి, ఆదిలక్ష్మి, కేశవరెడ్డి, కొర్లయ్య, కొండలు, నాగరాజు, మర్రెడ్డి, యరబోతుల శ్రీనివాసరావు, పాపిరెడ్డి, చంద్రయ్య, శాంతిరెడ్డి, కౌన్సిలర్లు రామిశెట్టి వెంకటేశ్వర్లు, గట్ల అరుణ కోటిరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించాలి : ఎంపీపీ

వెల్దుర్తి, జనవరి 30 : ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించాలని ఎంపీపీ చింతా శివరామయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. వెల్దుర్తిలో మంగళవారం జరిగిన మండల పరిషత్ సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో పనులతోపాటు కొత్త పనులు గుర్తించాలన్నారు. అనంతరం ఉత్తమ ఏఈగా అవార్డు అందుకున్న పంచాయతీ రాజ్ ఏఈ పాశం శ్రీనివాసరెడ్డిని అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ కోటేశ్వరనాయక్, సొసైటీ ప్రెసిడెంట్ తాటికొండ పుల్లారెడ్డి, గుంటక చెన్నారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దుర్గ పాల్గొన్నారు.

కారు, ట్రాక్టర్ ఢీ : వ్యక్తికి స్వల్ప గాయాలు

వెల్దుర్తి, జనవరి 30 : కారు, ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన మంగళవారం ఉప్పలపాడు సమీపంలో జరిగింది. ఉప్పలపాడుకి చెందిన కందుల వెంకటరెడ్డి ట్రాక్టర్‌పై వెల్దుర్తి వైపు వెళుతున్నారు. వెల్దుర్తి నుంచి మాచర్ల వైపు వస్తున్న కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. సంఘటనలో వెంకటరెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఉప్పలపాడు పీహెచ్‌సీకి తరలించారు.

పిల్లుట్లలో జగనన్న సురక్షా

మాచవరం, జనవరి 30: మండలంలోని పిల్లుట్లలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం నిర్వహించారు. నలుగురు వైద్యులు పాల్గొని ప్రజలకు వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

మైనార్టీలకు అండగా టీడీపీ : కన్నా

సత్తెనపల్లి, జనవరి 30 : మైనార్టీలకు తెలుగుదేశం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని 29వ వార్డులో మంగళవారం 25 మైనార్టీ, బీసీ కుటుంబాలు వైసీపీ నుంచి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో పార్టీలో చేరాయి. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మైనార్టీలకు, బీసీలకు అన్ని విధాలా ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సుభానీ, షేక్ బాజీ, షేక్ ఫైనాన్స్ బాజీ, షేక్ నన్నే కర్రిల ఆధ్వర్యంలో ఈ కుటుంబాలు టీడీపీలో చేరాయి. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఎలినేడి రామ స్వామి, ఆతుకూరి నాగేశ్వరరావు, కటకం రామకృష్ణ, రాంబో బుడే, సయ్యద్ మాబూ, దూదేకే నూర్ బాషా జానీ బాబు, జానీ ఖాజావలి, అబ్దుల్ నబీ, జానీ బాషా, బాబు, పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్నాపై దాడికి నిరసన

రాజుపాలెం, జనవరి 30 : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణపై ముప్పాళ్ల మండలం తొండపి గ్రామంలో జరిగిన రాళ్ల దాడిని వ్యతిరేకిస్తూ మండలంలోని ఆకులగణపవరం గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నర్రా మల్లయ్యచౌదరి మాట్లాడుతూ కన్నా లక్ష్మీనారాయణ వివాదరహితుడని, గొడవలకు తావు లేకుండా పరిపాలన చేసిన మంచి మనిషి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ వాసు, మురికిపూడి కమలాకర్, మొరసా శ్రీను, మాజీ సర్పంచ్ నల్బూరి లక్ష్మీనారాయణ, మంచు రామకృష్ణ, ఓర్సు సింగరయ్య, బాలస్వామి, శివయ్య తదితరులు ఉన్నారు.

దమ్మాలపాడులో కన్నా, బొర్రాకు ఘనస్వాగతం

ముప్పాళ్ళ జనవరి 30: మండలంలోని దమ్మాలపాడులో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా అప్పారావులు సోమవారం పాల్గొని ప్రచారం చేశారు. చంద్రబాబు మినీ మ్యానిఫెస్టోను ఇంటింటికీ తిరిగి అందించారు. నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని డిజే డప్పులు, గజమాలతో స్వాగతం పలుకగా ముందుగా మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు, శిరిగిరి వెంకటరావు, రావిపాటి మధుబాబు, నార్నెపాడు సర్పంచ్ యలమందరావు, నానయ్య, డబ్బు కొట్టు నారాయణ, అత్తోట వెంకట కృష్ణ, గంగారాం ఖాశిం, కందుల మనోజ్, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ తోడేటి రవి, అత్తోట పూర్ణయ్య, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఆర్వో ప్లాంటు నిధుల దుర్వినియోగంపై విచారణ

ముప్పాళ్ళ జనవరి 30: ముప్పాళ్ళ గ్రామ పంచాయతీలో అధికార పార్టీ సర్పంచి, నాయకులు కలిసి ఆర్వో ప్లాంటు నిర్వహణ పేరుతో ప్రజాధనం రూ.15 లక్షలకు పైగా దుర్వినియోగం చేశారని స్థానిక న్యాయవాది గద్దల చిన కోటయ్య స్పందనలో కలెక్టర్ శివశంకర్‌కు ఆధారాలతో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈవోపీఆర్డీ రూపవతి మంగళవారం ముప్పాళ్ళ గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. కలెక్టర్‌కు నివేదిక అందిస్తామన్నారు.

తాపీ మేస్త్రి మృతికి కొమ్మాలపాటి సంతాపం

క్రోసూరు, జనవరి 30 : క్రోసూరు ఎస్సీ కాలనీకి చెందిన సీనియర్ తాపీ మేస్త్రి కంచర్ల బాబు(47) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఆయన తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా కూడా ఉన్నారు. ఆయన మరణ వార్త తెలియగానే మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఫోన్ ద్వారా బాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాబు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అన్నారు. తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు కూడా బాబు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ నాయకుడు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కాంద్రు కాశయ్య, గుడిపాడు బాషా, కంచేటి సాయి బాబు, దుద్దుల యోహాన్, మిరియాల కోటేశ్వరరావు, మన్నెం శ్రీనులు బాబు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అంబటి సభకు ఆదరణ కరువు

సత్తెనపల్లి, జనవరి 30 : పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో మంగళవారం సాయంత్రం జరిగిన వైఎస్ఆర్ ఆసరా సభకు ఆదరణ కరువైంది. సభ నాలుగు గంటలకు అని చెప్పటంతో పట్టణ, రూరల్ మండలాలకు చెందిన పొదుపు సంఘాల మహిళల ను వెలుగు సిబ్బంది, మెప్మా సిబ్బంది తరలించారు. అయితే సభకు మంత్రి అంబటి రాంబాబు 6:30 గంటలకు వచ్చారు. ఆ సమయానికే సభకు హాజరైన ఎక్కువ మంది మహిళలు వెనుదిరిగి వెళ్ళిపోయారు. అంబటి ప్రసంగించే సమయంలో ఖాళీ కుర్చీలు ఎక్కువగా కన్పించటంతో పాటు మహిళలు వెనుదిరిగి వెళ్ళి పోవటంతో మంత్రి తక్కువగా మాట్లాడి చెక్కులను అందించి సభను ముగించారు.



సభలో ఖాళీగా దర్శన మిస్తున్న కుర్చీలు

మహాత్మాగాంధీకి ఘన నివాళి



గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ, నేతలు

సత్తెనపల్లి, జనవరి 30 : పట్టణంలోని రఘురామ్ నగర్‌లో గల టీడీపీ ప్రజావేదికలో మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతిని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్‌లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి, జాతీయ నాయకుల విగ్రహాలకు కన్నా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఎలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, ఆతుకూరి నాగేశ్వరరావు, ఎలినేడి లక్ష్మీ తులసీ, నూర్ బాషా జానీ బాబు, గుజ్జర్లపూడి సతీష్, ఆళ్ళ సాంబయ్య, కోమటినేని శ్రీనివాసరావు, కంభాల వెంకటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, బత్తుల నాగేశ్వరరావు, జానీ ఖాజావలి తదితరులు పాల్గొన్నారు. కాగా ఆర్యవైశ్య నేతలు తారక రామ సాగర్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, ఆర్యవైశ్య నాయకులు జవ్వాజి రామ్మోహనరావు, పోతుగంటి రామకోటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, కొండలు, దేవతి శివ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి జ్ఞాన్ రాజ్‌పాల్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు మద్ది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్‌లో మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. గాంధీజీ విగ్రహంతో పాటు జాతీయ నాయకుల విగ్రహాలకు వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య నాయకులు నివాళులర్పించారు.

● రెంటచింతల, జనవరి 30: రెంటచింతలలోని రామాలయం సెంటర్లోని గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గిరిజన పాఠశాల విద్యార్థులకు టీషర్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఆర్ఎస్ పాఠశాల కరస్పాండెంట్ యేచూరి వెంకటసైదయ్య, గిరిజన పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు, సత్రశాల ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బద్దూరి బ్రహ్మానందరెడ్డి, వేణుగోపాలస్వామి ఆలయ అర్చకుడు కృష్ణమాచార్యులు, పల్లెల కోటిరెడ్డి, కాశిరెడ్డి, రమణారెడ్డి, నారాయణపురం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

● పెదకూరపాడు, జనవరి 30 : ఆదర్శ నీయుడు మహాత్మాగాంధీ అని ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకట రమణ అన్నారు. పెదకూరపాడులోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం జాతిపిత మహాత్మాగాంధీ 76వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● కారంపూడి, జనవరి 30 : కారంపూడిలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం ఆధ్వర్యాన గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చీతిరాల వెంకటకోటేశ్వరరావు, కార్యదర్శి కొత్త బ్రహ్మేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు కజ్జం పెద అంజనేయులు, జిల్లా కార్యదర్శి వెచ్చా వరలక్ష్మణరావు, విద్యా కమిటీ చైర్మన్ ఆత్మకూరి గోపి, సూరె సుబ్రహ్మణ్యం, మల్లికార్జునరావు, ఎస్‌పీఆర్ కృష్ణ, కొలిశెట్టి మల్లికార్జునరావు, కొల్లా సాంబయ్య పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి : కొమ్మాలపాటి

అచ్చంపేట, జనవరి 30 : తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా నడుం బిగించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. అచ్చంపేట, క్రోసూరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులతో మంగళవారం పెదకూరపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని నాయకులను కోరారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. మండల నాయకులు గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్ళి మన కొమ్మాలపాటి బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ అనే పథకాలను వివరించి రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు. ఓటరు లిస్టులో అవకతవకలు ఉంటే ఎన్నికల అధికారికి వినతి పత్రం సమర్పించాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అచ్చంపేట, క్రోసూరు మండలాల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, షేక్ చిన బాషా, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు నల్లమేకల వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్ బత్తుల శ్రీనివాసరావు, జువ్వా రామారావు, ఏపూరి నాగేశ్వరరావు, పిల్లకతుపుల రామయ్య, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

సమస్యలపై గళమెత్తిన అధికార పార్టీ కౌన్సిలర్లు



సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్ లక్ష్మీతులసీ

సత్తెనపల్లి, జనవరి 30 : అధికార పార్టీ కౌన్సిలర్లు మంగళవారం జరిగిన పురపాలక సంఘ సాధారణ సమావేశంలో సమస్యలపై గళ మెత్తారు. పురపాలక సంఘ కౌన్సిల్ హాల్‌లో మంగళవారం చైర్మన్ చలంచర్ల లక్ష్మీ తులసీ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న 20వ వార్డు కౌన్సిలర్ కూకుట్ల లక్ష్మీ మాట్లాడుతూ వార్డులో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, ఎక్కడి చెత్త అక్కడే ఉండటం వల్ల దోమలు వృద్ధి చెందుతున్నాయన్నారు. కమిషనర్ షమ్మి మాట్లాడుతూ సమస్యను పరిష్కరిస్తామన్నారు. 31వ వార్డు కౌన్సిలర్ తురకా మేరీ గ్రేస్ మాట్లాడుతూ రఘురామ్‌నగర్‌లో ఆరోగ్య కేంద్రం వద్ద కావాలని 24 అడుగుల రోడ్లు వేశారని, అవసరం లేని చోట రోడ్లు వేయటం తగదన్నారు. రూ.75 లక్షలు పెట్టి హెచ్‌డీ పైపు లైన్‌లు వేశారని, దీని వల్ల ఎవరికి ప్రయోజనమో అధికారులు చెప్పాలన్నారు. పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తున్నారని, మునిసిపల్ అధికారులు పట్టిపట్టనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. కమిషనర్ షమ్మి మాట్లాడుతూ మేరీ గ్రేస్ చెప్పిన సమస్యలను పరిష్కరించటానికి కృషి చేస్తామన్నారు. 19వ వార్డులో పారిశుధ్యం అధ్వానంగా ఉందని ఆ వార్డు కౌన్సిలర్ ఏ శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త శ్రీను అనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పురపాలక సంఘంలో పెత్తనం చెలాయిస్తున్నాడన్నారు. దీనిపై కమిషనర్ షమ్మి మాట్లాడుతూ పనుల నిమిత్తమే కొత్త శ్రీను కార్యాలయానికి వస్తున్నాడని, అతను టౌన్ ప్లానింగ్ విభాగంలో మాత్రమే విధులు నిర్వహించాలన్నారు. ఎజెండాలో పొందుపరిచిన పలు అంశాలను కౌన్సిలర్లు ఆమోదించారు. సమావేశంలో వైస్ చైర్మన్ కోటేశ్వరరావు నాయక్, నాగుల్ మీరా, కౌన్సిలర్లు అచ్యుత శివ ప్రసాదు, సతీష్, కంభంపాటి అబ్రహం, జానీ బాషా, బండి రాజ్యలక్ష్మి, గోవిందమ్మ, రంగిశెట్టి సుమన్, ఎ.రమేష్, గడ్డం శ్రీలత, పలువురు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

సత్తెనపల్లి, జనవరి 30 : రాష్ట్ర అభివృద్ధి టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని 31వ వార్డు కౌన్సిలర్ తురకా మేరీ గ్రేస్ అన్నారు. పట్టణంలోని 31వ వార్డులో మంగళవారం బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఆమెతో పాటు వార్డుకు చెందిన టీడీపీ నేతలు ఉన్నారు. పట్టణంలోని 8వ వార్డులో వార్డు టీడీపీ అధ్యక్షుడు చిలకా శ్యామ్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గుజ్జర్లపూడి స్టాలిన్, చింతపల్లి అజయ్ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కన్నాకు గన్‌మెన్‌లతో భద్రత కల్పించాలి

సత్తెనపల్లి, జనవరి 30 : టీడీపీ సత్తెనపల్లి నియోజక వర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణకు గన్‌మెన్‌లతో భద్రత కల్పించాలని టీడీపీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ నేతలు కోరారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గతంలో కన్నాకు ఉన్న గన్‌మెన్‌లను ప్రభుత్వం కుట్ర పూరితంగా తొలగించిందన్నారు. వెంటనే కన్నాకు గన్‌మెన్‌లతో భద్రత కల్పించాలని నాయకులు ఈమని చంద్రశేఖర్, కొర్రపాటి సురేష్, పాలపర్తి రాము, ఎస్ఎం నిజాముద్దీన్, టైగర్ ప్రసాదు కోరారు.

ముగిసిన ఆదాం అంత్యక్రియలు

సత్తెనపల్లి, జనవరి 30 : మండలంలోని గర్నెపూడికి చెందిన టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పురం ఆదాం అంత్యక్రియలు మంగళవారం గ్రామంలో జరిగాయి. కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు నియోజకవర్గానికి చెందిన టీడీపీ ఎస్సీ సెల్ నేతలు, కార్యకర్తలు గర్నెపూడికి తరలివెళ్ళి ఆదాం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని గర్నెపూడిలో మృతి చెందిన టీడీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షు డు పురం ఆదాం మృతదేహాన్ని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరు బ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోదా జాన్‌పాల్ తదితరులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేగ్రామంలో మృతి చెందిన మాల మహా నాడు కార్యకర్త కాశిమళ్ళ సంగీతరావు మృతదేహాన్ని కూడా వారు సందర్శించి నివాళులర్పించారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఓట్ల డబుల్ ఎంట్రీపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు జీవీ పిర్యాదు

వినుకొండ, జనవరి 30: వినుకొండ నియోజకవర్గంలో కొన్ని పోలింగ్ బూత్‌లలో శాశ్వతంగా వలసవెళ్ళిన, చనిపోయిన వారి ఓట్లను ఫారం7 దరఖాస్తు చేసినప్పటికీ తొలగించలేదని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మీనాకు ఫిర్యాదు చేశారు. స్థానికంగా ఉన్న బీఎల్వోలు, ఏఈఆర్వోలు, ఈఆర్‌వోలకు ఎన్నిసార్లు పిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. టీడీపీకి చెందిన మొత్తం 587ఓట్లను ఇష్టారాజ్యంగా తొలగించారని, ఓటర్ల జాబితా అవకతవకలపై చర్యలు తీసుకోవాలని కోరారు.



కలెక్టర్ శివశంకర్‌కు వినతి పత్రాలు అందజేస్తున్న డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు

ప్రజాస్వామ్యబద్ధంగా బదిలీలు చేయాలి

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, జనవరి 30: అధికారులను ప్రజాస్వామ్యబద్ధంగా బదిలీ చేయాలని కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఆర్డీవో ఎం.శేషిరెడ్డిలకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ స్థానచలనం లేకుండా ఉన్న వారు అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తారని అన్నారు. ఎన్నికల సమయంలో అధికారులను బదిలీ చేయకపోవటం దేనికి సంకేతమన్నారు. ఎన్నికల సమయం నాటికి ప్రభుత్వ ఉద్యోగులందరినీ బదిలీ చేయాలన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా స్థానచలనం లేకుండా పనిచేస్తున్న అధికారుల వివరాలను కలెక్టర్, ఆర్డీవోలకు అందజేశారు.

కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రియాదవ్, మాజీ ఎంపీపీ కడియం కోటిసుబ్బారావు, మాజీ కౌన్సిలర్ కొప్పూరి బాబు, తెలుగు యువత నాయకుడు శాఖమూరి మారుతి, నాగూర్, సి.హరికృష్ణ, టీడీపీ నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ మాబు, బాషా తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ, జొన్నలగడ్డ సర్వేయర్‌లపై చర్యలు తీసుకోవాలి

● పీడీఎం నాయకుల డిమాండ్

నరసరావుపేట టౌన్, జనవరి 30: సర్వేలో అక్రమాలకు పాల్పడుతున్న వినుకొండ సర్వేయర్ రవికుమార్, జొన్నలగడ్డ సర్వేయర్ రామాంజనేయులుపై చర్యలు తీసుకోవాలని పీడీఎం నాయకులు డిమాండ్ చేశారు, మంగళవారం నరసరావుపేట ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎం నాయకులు మాట్లాడుతూ వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి రెవెన్యూ గ్రామంలో 256-బీ2బీ1లో రెండు ఎకరాలకుగాను నాలుగు సెంట్లు తగ్గించారని అన్నారు. 256-బీ1లో 45 సెంట్లకు గాను 40 సెంట్లు ఎక్కించారన్నారు. ఇదే రెవెన్యూ గ్రామంలో నిసంకి వెంకటేశ్వర్లుకు 2.40 ఎకరాలకు 20 సెంట్లు తగ్గించారని, యాదాల శ్రీనివాసరావుకు వివిధ సర్వే నెంబర్లలో 50సెంట్లు తగ్గించారని తెలిపారు. పక్కన ఉన్న సర్వే నెంబర్లలో వీళ్ల భూములు ఎక్కించారన్నారు. వినుకొండ మండలంలో రవికుమార్ వల్ల అనేక మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనిపై గతంలో కలెక్టర్ కార్యాలయం స్పందనలో ఫిర్యాదు చేశామని, సమస్యలు పరిష్కారం కాకుండానే పరిష్కారం అయినట్లు మెసేజ్ వచ్చిందన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న సర్వేయర్లపై తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో పీడీఎం జిల్లా కార్యదర్శి జీ రామకృష్ణ, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటా నాయక్, పీడీఎం నాయకులు ఎస్‌కే మస్తాన్‌వలి, వై వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, తదితరులు పాల్గొన్నారు.



నిరసన దీక్షలో కూర్చున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు తదితరులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై సీపీఐ నిరసన

నరసరావుపేట టౌన్, జనవరి 30: ప్రత్యేక హోదాపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మోసపూరిత వైఖరిపై వైఖరిపై సీపీఐ నాయకులు మంగళవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట గాంధీ పార్కువద్ద నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీ సాధన సమితి నాయకుడు కాసా రాంబాబు మాట్లాడుతూ ప్రత్యేక హోదా, విభజన హామీలు నెరవేర్చకుండా ఏ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇవ్వాలని ఆనాడు బీజేపీ కోరిందని, మోదీ వెంకటేశ్వరస్వామి సాక్షిగా మాటఇచ్చి తప్పారన్నారు. రాష్ట్ర ప్రజలు రాజధాని లేక కుమిలిపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, గురజాల ఏరియా సీపీఐ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, పెదకూరపాడు ఏరియా సీపీఐ ఏరియా కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, దాసరి వరహాలు, ఉప్పలపాటి రంగయ్య, జక్రం, డేవిడ్, జమ్మలమడి వెంకటేశ్వర్లు, కోయ శ్రీను, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో విదేశీ విద్యపై అవగాహన సదస్సు

నరసరావుపేట టౌన్, జనవరి 30: స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో మంగళవారం విదేశీ విద్యపై అవగాహన సదస్సు నిర్వహించామని ప్రిన్సిపాల్ నాతాని వెంటేశ్వర్లు తెలిపారు. విదేశాలలో ఉన్న వివిధ కోర్సులు, ఉద్యోగ అవకాశాలను తెలియజేశారు. ఐర్లాండ్‌కు చెందిన డేవిడ్ ఫోలేన్ విదేశాలలో స్కాలర్‌షిప్‌లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎం బాలకోటేశ్వరరావు, ఎల్ ఆంజనేయులు, ఎం.అప్పారావు పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధిపై అవగాహన కల్పిస్తాం

● డీఎంహెచ్‌వో డాక్టర్ రవి

నరసరావుపేట టౌన్, జనవరి 30: గాంధీ వర్థంతి నుంచి ఫిబ్రవరి 13వరకు ప్రతి ఏడాది కుష్ఠువ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని డీఎంహెచ్‌వో డాక్టర్ బీ రవి అన్నారు. మంగళవారం నరసరావుపేట డీఎంహెచ్‌వో కార్యాలయంలో మహాత్మాగాంధీ వర్థంతిని పురస్కరించుకొని స్పర్శ కుష్ఠువ్యాధిపై అవగాహన కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీ రవి మాట్లాడుతూ మహాత్మాగాంధీ కుష్ఠువ్యాధిగ్రస్తులపై చూపిన ప్రేమను స్ఫూర్తిగా తీసుకొని ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహిస్తారని చెప్పారు. కుష్ఠువ్యాధి అనేది ప్రారంభంలో స్పర్శలేని రాగిరంగు మచ్చ రూపంలో వస్తుందని, ఎవరికైనా శరీరం మీద ఎలాంటి మచ్చలు ఉన్నా, ఆరోగ్యకేంద్రాలకు పంపాలన్నారు. ఎండీటీ మందులు వాడితే ఈ వ్యాధి పూర్తిగా తగ్గుతుందన్నారు. ఈ ఏడాది స్లోగన్ వివక్షను నిర్మూలిద్దాం, గౌరవాన్ని స్వాగతిద్దాం తీసుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ డీ హనుమకుమార్, శోభారాణి, నడిపినేని బ్రహ్మయ్య, సత్యనారాయణ, పట్టణ ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్మీడియెట్ విద్యాధికారి నీలావతిదేవి, ప్రత్యేక అధికారి టీ శేఖర్ తదితరులు

విద్య పరీక్షల నిర్వహణపై అవగాహన సదస్సు

నరసరావుపేట టౌన్, జనవరి 30: స్థానిక కేఆర్ జూనియర్ కళాశాలలోని పల్నాడు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యా కార్యాలయంలో ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ ఎన్విరాన్‌మెంటల్ విద్య పరీక్షల నిర్వహణపై అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. సదస్సును పల్నాడు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి ఎం నీలావతిదేవి ప్రారంభించారు. పరీక్షల నిర్వహణ ప్రత్యేక అధికారి టీ శేఖర్ మాట్లాడుతూ ప్రశ్నాపత్రం డౌన్‌లోడ్, పరీక్ష నిర్వహణ, వాల్యువేషన్, మార్కులు కంప్యూటర్‌లో నమోదు చేయటం గురించి తెలియజేశారు. ఫిబ్రవరి 2న ఎథిక్స్ అండ్ హ్యూమన్‌వాల్యూస్, 3న ఎన్విరాన్‌మెంట్ విద్య పరీక్షలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో డీఈసీ సభ్యులు టీవీ కృష్ణారెడ్డి, పీ శ్రీనివాసరావు, ఆర్‌కే ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పరీక్షల నిర్వహణ జవాబు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సదస్సుకు పల్నాడు జిల్లా అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

కాలంచెల్లిన ఆర్టీసీ బస్సులతో అవస్థలు

● కుంటుపడిన బస్సుల నిర్వహణ

● తరచూ ప్రమాదాలకు గురవుతున్న ఆర్టీసీ బస్సులు



నరసరావుపేట రోడ్డులో నడిరోడ్డుపై ఆగిపోయిన ఆర్టీసీ బస్సు (ఫైల్‌ఫోటో)

వినుకొండ టౌన్, జనవరి 30: వినుకొండ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలంటే ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు. కాలం చెల్లిన బస్సులతో పాటు ఆర్టీసీ బస్టాండ్‌లో వసతులు లేక ప్రయాణికులు నిత్యం అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఎక్కిన బస్సు గమ్యస్థానానికి చేరుతుందా లేదా అనే అనుమానం కలుగుతున్నాయి. ఒక బస్సుకు బ్రేక్‌లు పోతే, మరొక బస్సుకు పక్కన ఉన్న అద్దాలు ఊడిపోవడంతో పాటు రోడ్డుపై ఏర్పడ్డ గతుకుల తాకిడికి ప్రమాదం ఎటు వైపు నుంచి పొంచి ఉందోనన్న భయం వారిని నిత్యం వేధిస్తోంది. వినుకొండ ఆర్టీసీ డిపోలో మొత్తం 93బస్సులు ఉండగా 26 అద్దె బస్సులు, 67 ఆర్టీసీ బస్సులు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు విజయవాడ, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు సర్వీసులను నడుపుతుంది. ప్రభుత్వం బస్సుల్లో అత్యధికంగా కాలం చెల్లిన బస్సులతో కాలయాపన చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. గత నెల 16వ తేదీన ఓ ఆర్టీసీ బస్సుకు బ్రేక్ ఫెయిల్ కావడంతో పట్టణ నడిబొడ్డున బైక్‌ను ఢీకొనడంతో రాంబాబు అనే యువకుడి నిండుప్రాణాలు గాలిలో కలిశాయి. ఇది మరువక ముందే వెల్లలచెరువు వద్ద వినుకొండ నుంచి నరసరావుపేట వెళ్తున్న ఆర్టీసీ బస్సు బ్రేక్ ఫెయిల్ అయి మరో యువకుడిని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఇలా చెప్పుకుంటూ పోతే నెలలో ఒకటి రెండు సంఘటనలు వినుకొండ ఆర్టీసీ బస్సుల్లో ప్రమాదాలు పరిపాటిగా మారాయి. ఇటీవల నరసరావుపేట రోడ్డు వెళ్లే ఆర్టీసీ బస్సు మధ్యలోనే ఆగిపోయింది. కాలం చెల్లిన బస్సులతో ఆర్టీసీ సిబ్బంది నిత్యం పలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. నిత్యం వినుకొండ నుంచి రాత్రి వేళల్లో హైదరాబాద్ వెళ్లే బస్సులు సైతం ఆగిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పటికైనా పల్లెలు, పట్టణాలకు ప్రజలను చేరవేసే పాత ఆర్టీసీ బస్సుల స్థానంలో కొత్త బస్సులను ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని పలువురు కోరుతున్నారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి

చిలకలూరిపేట, జనవరి 30: పలు గ్రామాల్లో వర్థంతి సందర్భంగా గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ వర్థంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ గాంధేయ వాదమే కాంగ్రెస్ మూల సిద్ధాంతమని, సమాజాన్ని శాంతి, అహింసామార్గంలో నడిపించటం కాంగ్రెస్‌కే సాధ్యం అన్నారు. జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జాస్తి నాగాంజనేయులు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కుర్రా హనుమంతరావు, చేరెడ్డి శ్రీరామరెడ్డి, మిరియాల వెంకటరత్నం తదితరులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఆర్‌టీ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శారదా జడ్పీ హైస్కూల్‌లో స్వాతంత్ర్య ఉద్యమం, నాయకుల గురించి, అహింసావాదం గురించి వివరించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాపు వెంకటరావు, ఆళ్ళ వేమనరెడ్డి, తోటకూర వేంకటనారాయణ, గల్లా సాంబశివరావు, గోగినేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

● నాదెండ్ల: మండలంలోని పలు గ్రామాల్లో గాంధీ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపవరం, సాతులూరు, నాదెండ్ల తదితర గ్రామాల్లోని గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఐనవోలు రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ గాంధీ త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమాల్లో నాయకులు ఎం.నరసింహారావు, హనుమంతరావు, పసుమర్తి శివనాగేశ్వరరావు, ఐనవోలు శివనాగేశ్వరరావు, మణిదీప్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

● చిలకలూరిపేట అర్బన్: హక్కుల హననానికి చిరునామాగా మారిన వైసీపీ పాలనకు చరమ గీతం పాడాలని అప్పుడే గాంధీజీ నిజమైన నివాళి అని మాజీమంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సంపూర్ణ గ్రామ స్వరాజ్యం, మద్యపాన నిషేధంపై గాంధీజీ కలలు గన్న ఏ ఒక్క ఆదర్శానికి విలువ లేకుండా పాలనసాగిస్తూ, అరాచకవాదిగా మారిన జగన్‌కు రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మహాత్మాగాంధీ వర్థంతి సందర్భంగా జనసేన నాయకులతో కలసి ప్రత్తిపాటి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వకర్త తోట రాజారమేష్‌తో పాటు టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పార్లమెంట్ తెలుగురైతు అధ్యక్షుడు మద్దూరి వీరారెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు కూనల ప్రమీల, లక్ష్మీ తిరుమల తదితరులు పాల్గొన్నారు.

● వినుకొండ: మహాత్మాగాంధీ ఆశయసాధన, ఆలోచనకు అనుగుణంగా యువత ముందుకు సాగాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుడివాడ చిన్నగురునాథం అన్నారు. మహాత్మాగాంధీ 76వ వర్థంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గురున్నాథం మాట్లాడుతూ గాంధీ అహింసా మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించారని, ప్రతిఒక్కరూ మహాత్ముని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో తెల్లాకుల రాజేష్‌ఖన్నా, మోటమర్రు నరసింహారావు, సనిశెట్టి లక్ష్మీనారాయణ, దివ్వెల పుల్లారావు, అడ్డగిరి జగదీష్, మద్ది శ్రీనివాసరావు, గజవల్లి పవన్‌కుమార్, మండవ కిరణ్‌కుమార్, సుబ్రహ్మణ్యం, గట్టుపల్లి శ్రీనివాసరావు, గుడిపాటి చంద్రశేఖర్, కన్నెగండ్ల కోటేశ్వరరావు, ఖజ్జాయం విజయలక్ష్మి, యిమ్మడిశెట్టి వెంకటేష్, కన్నెగండ్ల పవన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారతదేశానికి ఆయన చేసిన సేవల గురించి కొనియాడారు.

మసీదు మాన్యం భూములను ముస్లింలకే పంచుతాం: ఎమ్మెల్యే బొల్లా



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ టౌన్, జనవరి 30: ఒక చెంపన కొడితే మరొక చెంప చూపేవిధంగా ఉండకూడదని, ఎన్నికలు ఏమైనా సరే ముస్లింల ఆస్తిని వారికే పంచిపెడతామని స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మార్కాపురం రోడ్డులోని పసుపులేరు బ్రిడ్జి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఆటోనగర్ శంకుస్థాపన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిలపక్షం పేరుతో వినుకొండ పట్టణంలో కమ్యూనిస్టులు, బీజేపీ, జనసేన, టీడీపీ అందరూ ఒకటే అని అన్నారు. ఎక్కడినుంచో వినుకొండకు వస్తున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు వినుకొండలో మసీదుమాన్యంలోని ప్లాట్లు పేదలకు అమ్మి డబ్బులు తీసుకొని వెళ్తున్నారని ఆయన విమర్శించారు. మసీదుమాన్యం భూములు ముస్లింల్లోని పేదలకు దక్కేలా చూస్తామన్నారు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ భూములు ఆక్రమిస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రగతి ఆటోనగర్ అధ్యక్షుడు మహబూబ్, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నబ్బాయి, కౌన్సిలర్ గంటా కాలేషా, వైసీపీ నాయకులు బాలిరెడ్డి, పీఎస్ ఖాన్, మోటార్స్ మెకానిక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఏడుగురికి రూ.10.15లక్షల విలువ చేసే సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అందజేశారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి

● ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట రూరల్, జనవరి 30: రాష్ట్రంలో మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లోని భువనచంద్ర టౌన్ హాలులో వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల పొదుపు సంఘాలకు వరుసగా నాలుగో సంవత్సరం ఆసరా నిధులను అందజేయడం జరిగిందన్నారు. నరసరావుపేట రూరల్ పరిధిలో వరుసగా నాలుగో విడత 1556 స్వయం సహాయక గ్రూపులకు చెందిన 15560 మంది డ్వాక్రా మహిళలకు రూ.11.75కోట్లను అందజేయడం జరిగిందన్నారు. నరసరావుపేట రూరల్ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు నాలుగు విడతలుగా మొత్తం రూ.47.02కోట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్లు, డైరెక్టర్లు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

నరసరావుపేట రూరల్, జనవరి 30: స్థానిక జొన్నలగడ్డలోని తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తిరుమల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 23మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా వైవీ నారాయణ తెలిపారు. బెంగుళూరుకు చెందిన కోడ్‌నెస్ట్ కంపెని ప్రతినిధులు మంగళవారం కళాశాలలో విద్యార్థులకు మొదట ఆన్‌లైన్ టెస్టు నిర్వహించారు. కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో వివిధ బ్రాంచిల నుంచి 240 మంది విద్యార్థులు పాల్గొనగా తిరుమల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు 23మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనంగా రూ.6,00,000/- అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, కళాశాల చైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, వైస్ చైర్మన్ బత్తిన నాగేశ్వరరావు, కోశాధికారి దండా బ్రహ్మానందం, ప్లేస్‌మెంట్ అధికారిని అభినందించారు.

నేటి నుంచి గ్రామ దేవతల వార్షికోత్సవాలు

నాదెండ్ల, జనవరి 30: మండలంలోని సాతులూరులో గ్రామ దేవతల దేవాలయం 9వ వార్షిక వేడుకలు బుధవారం నుంచి ప్రారంభమవుతాయి. ఫిబ్రవరి 8వ తేదీ వరకు ప్రతిరోజు అమ్మవార్లకు దేవాలయం వద్ద ఘటములతో సద్ది తయారుచేసి సమర్పించనున్నారు. దేవాలయం వద్ద ప్రతి రోజు వినోద కార్యక్రమాలు ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు.

ఆర్ఎంపీ, పీఎంపీ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

వినుకొండ, జనవరి 30: విజయవాడలో ఫిబ్రవరి 4వ తేదీన జరిగే ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల రాష్ట్ర మహాసభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూనియన్ అధ్యక్షుడు పాశం నాగమల్లేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీలతో కలిసి మహాసభ గోడప్రతులను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో బ్రహ్మానందం, ఎం.బ్రహ్మయ్య, షేక్ హుస్సేన్, రామలింగాచారి, రాష్ట్ర నాయకులు సత్తార్, వలి, శేషసాయి, మురళీకృష్ణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాలు

వినుకొండ, జనవరి 30: విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో సంగీత బ్రహ్మ త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాలను పట్టణంలోని కోదండరామస్వామి ఆలయ ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. త్యాగరాజస్వామి ఆరాధన దైవం సీతారామచంద్ర పటం, త్యాగరాజస్వామి పటంతో ఉదయం నగరసంకీర్తన, స్వామివారి విగ్రహానికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చందలూరి సుబ్బారావు, కోటా మల్లికార్జునరావు, భాగవతుల రవికుమార్, గజవల్లి నాగపవన్‌కుమార్, కొలిశెట్టి సుబ్బారావు, గుడిపాటి బాలరావు, గోనుగుంట్ల గంటారావు, భవనాసి సాంబశివరావు, కంచర్ల భద్రయ్య, పూజారి చంటి, కోటా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీఎస్పీ

రొంపిచర్ల, జనవరి 30: మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ మహేష్ మంగళవారం పరిశీలించారు. రొంపిచర్ల, గోగులపాడు, అలవాల, సుబ్బయ్యపాలెం తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీచేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను ఎస్ఐ పాల్‌రాజ్ రవీంద్రను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహిస్తామని డీఎస్పీ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలను పరిశీలించారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

రొంపిచర్ల, జనవరి 30: కుష్ఠు వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్.రేవతి బాయి మంగళవారం తెలిపారు. గాంధీ వర్థంతి సందర్భంగా 15రోజుల పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో వైద్య సిబ్బంది సర్వే నిర్వహిస్తారని తెలిపారు. వ్యాధి లక్షణాలు కన్పిస్తే పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామన్నారు. ప్రాథమిక దశలోనే ఈ వ్యాధిని గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వినుకొండ అభివృద్ధికి కృషిచేస్తా: కమిషనర్ శివారెడ్డి

వినుకొండ, జనవరి 30: వినుకొండ మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా విధుల్లో చేరిన ఎస్‌వీ శివారెడ్డిని మున్సిపల్ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు మంగళవారం ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. కర్నూలులో డిప్యూటీ కమిషనర్‌గా పనిచేశానని, గతంలో సెక్రటేరియట్‌లో ఎక్కువకాలం పనిచేశానని, వినుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి కష్టపడి పనిచేస్తానని కమిషనర్ శివారెడ్డి తెలిపారు. అనంతరం నూతన కమిషనర్‌తో పాటు, ఇన్‌చార్జి కమిషనర్ వెంకయ్య, ఏఈ చంద్రశేఖర్‌లను కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

రాష్ట్రంలో సామాన్యులు బతకలేని పరిస్థితి

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ● టీడీపీలో చేరికలు

చిలకలూరిపేట అర్బన్, జనవరి 30: జగన్ అరాచక పాలనకు సామాన్య, మధ్యతరగతి ప్రజలు బతకలేని దుస్థితి నెలకుందని మాజీమంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆవేదన వ్యక్తం చేశారు. అసలే ధరల మంటలతో అల్లాడిపోతున్న ప్రజలపై మరోసారి విద్యుత్ చార్జీల భారం వేయాలని జగన్ సర్కార్ చేస్తున్న ప్రయత్నాలపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పటికే కరెంటు బిల్లుల దెబ్బకు ప్రజలు లబోదిబోమంటుంటే మరో రూ.20వేలకోట్ల భారం వారిపై వేయాలని చూస్తుండటం దారుణమన్నారు. 2024-25 సంవత్సరానికి డిస్కమ్ టారిఫ్‌లో చూపింది రూ.251 కోట్లే. ఐనా దొడ్డి దారిలో ప్రజలపై ఇన్ని వేల కోట్లు భారం వేయాలని చూడటం దారుణమన్నారు. పట్టణంలోని 21వ వార్డుకు చెందిన కౌస్తుబా సోషల్ అండ్ కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోమాత నవీన్ నాయుడు, పొత్తుల భాస్కర్, అన్నపురెడ్డి విమలలతో పాటు మరి కొంతమంది మంగళవారం ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి ప్రత్తిపాటి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ జగన్ అసమర్థ పాలన, చిలకలూరిపేటలో వైసీపీ నాయకుల దోపిడీ విధానాలు నచ్చక వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నట్లు తెలిపారు. జగన్‌ను ఇంటికి సాగనంపేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రశ్నించినందునే ప్రతిపక్షాలపై తప్పుడు కేసుల పెట్టడమే పనిగా పెట్టుకున్నారని, కోర్టుల్లో మొట్టికాయలు తింటున్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. ముందస్తు బెయిల్ రద్దు చేయటానికి నిరాకరించిన సుప్రీం కోర్టు తీర్పు జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు. చంద్రబాబుపై పెట్టిన కేసుల్లో అంతిమ విజయం న్యాయానిదేనని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

కెనరా బ్యాంక్ క్రీడా సామగ్రి వితరణ



పాఠశాలకు అందజేసిన క్రీడా సామగ్రితో మేనేజరు తదితరులు

నాదెండ్ల, జనవరి 30: మండలంలోని సాతులూరులోని జడ్పీ ఉన్నత పాఠశాలకు కెనరా బ్యాంక్ వారు రూ.1.65లక్షలు విలువైన క్రీడా సామగ్రిని మంగళవారం అందజేశారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా వివిధ రకాల క్రీడా సామగ్రిని పాఠశాల సిబ్బందికి బ్యాంక్ చీఫ్ మేనేజర్ కే ఉమా మహేష్‌బాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా సామగ్రిని సద్వినియోగం చేసుకొని ఎదగాలన్నారు. చదువుతో పాటు విద్యార్థులకు క్రీడలూ ముఖ్యమేనన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరావు, ఉపాధ్యాయులు ఎం.ప్రసాదు, పీడీ కే అంజమ్మ, ఏఎం మురళీకృష్ణ, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

● ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాసర్‌జీ

చిలకలూరిపేట, జనవరి 30: ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బందెల నాసర్‌జీ మంగళవారం ఆరోపించారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచటం లేదన్నారు. కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ లేకపోవటంతో యాజమాన్యాలు విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వటం లేదన్నారు. శిథిలావస్థకు చేరిన సంక్షేమ హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించాలని కోరారు. సీనియర్ న్యాయవాది, రావిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజం సుస్థిర, సమగ్ర అభివృద్ధి సాధించాలంటే నాణ్యమైన మానవ వనరులు, నాణ్యమైన విద్య అవసరమన్నారు. సదస్సులో సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా నిరుద్యోగుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఉద్యోగ కల్పన లేకపోవటంతో నిరుద్యోగుల్లో అశాంతి పెరిగిపోతున్నదని తెలిపారు. సదస్సులో బొంతా భగత్‌సింగ్, పేలూరి రామారావు, గాత్రం భగత్‌సింగ్, నాయుడు శివకుమార్, మేకపోతుల నాగేశ్వరరావు, మేఘావత్ సాయి, జాన్ వెస్లీ, ఫణి తదితరులు పాల్గొన్నారు.

నేడు విజయవాడలో మద్యంపై యుద్ధం

చిలకలూరిపేట, జనవరి 30: ఈ నెల 31న విజయవాడలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మద్యంపై యుద్ధం అనే నినాదంతో చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల మంగళవారం తెలిపారు. మద్యం వల్ల రాష్ట్రంలో 70శాతం కుటుంబాలు అనారోగ్యంబారిన పడుతున్నట్టు పేర్కొన్నారు. 2024 నాటికి రాష్ట్రంలో మద్యం షాపు లేకుండా చేసి ఎన్నికలకు వస్తానని చెప్పిన జగన్ ఆ హామీని నిలబెట్టుకోలేదని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో మహిళలు విజయవాడలో జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

జాతీయ క్యారమ్స్‌కు పురుషోత్తమపట్నం విద్యార్థి ఎంపిక

చిలకలూరిపేట, జనవరి 30: ఫిబ్రవరి 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు తమిళనాడులోని మదురైలో జరిగే జాతీయ స్థాయి క్యారమ్స్ జట్టుకు స్థానిక పురుషోత్తమపట్నం హైస్కూల్‌కు చెందిన ఇంగ్లీషు మీడియం విద్యార్థి షేక్ తౌసిఫ్ ఎంపికయ్యారు. విజయవాడలో జరిగిన 18సంవత్సరాల లోపు బాలుర విభాగంలో ఇతడు ప్రతిభచూపి రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్టు హైస్కూల్ హెచ్ఎం నాగప్రసాదు, పీఈటీ షేక్ బషీర్, స్కూల్ డైరెక్టర్ వలేటి నాగేశ్వరావులు మంగళవారం తెలిపారు.



కిరణ్ కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న వైసీపీ నాయకుడు మల్లెల కోటేశ్వరరావు

రెండు కుటుంబాలకు మల్లెల ఆర్థికసాయం

చెంఘీజ్‌ఖాన్‌పేట (యడ్లపాడు), జనవరి 30: యడ్లపాడు మండలం చెంఘీజ్‌ఖాన్‌పేట గ్రామానికి చెందిన తిరువాయిపాటి కిరణ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు కిరణ్ కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయాన్ని ప్రకటించారు. రాజేష్‌నాయుడు ఆదేశాల మేరకు పార్టీ నాయకులు మల్లెల కోటేశ్వరరావు మంగళవారం కిరణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయాన్ని అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు కటారి శంకరరావు తల్లి పార్వతి మంగళవారం మృతిచెందగా మట్టిఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థికసాయాన్ని కోటేశ్వరరావు అందజేశారు. ఆయన వెంట 1వ వార్డు కౌన్సిలర్ తులం సుధాకర్, నాయకులు తులం శివప్రసాద్, బొంతా రమణయ్య, పాపారావు, తులం వెంకయ్య, చంద్రశేఖర్, బళల శివరామకృష్ణ, చాతరాజుపల్లి శ్రీనివాసరావు, మండలనేని నరసింహారావు, కేసం దుర్గాప్రసాద్, చాతరాజుపల్లి సాంబశివరావు తదితరులు ఉన్నారు.